సాక్షి 24|7

జగిత్యాల

మంగళవారం 29-8-2017





త్వరలోనే కమిటీలు

మంత్రి ఈటల అధ్యక్షతన నేడు కీలక సమావేశం

- రైతు సమన్వయ సమితిలకు శ్రీకారం
- నామినేటెడ్ ద్వారా సాగుచేసే రైతుల ఎంపిక
- గ్రామస్థాయిలో 15, మండల, జిల్లాస్థాయిల్లో 24 మంది
- మహిళ రైతులకు మూడోవంతు ప్రాతినిధ్యం
- వచ్చే 9లోగా వేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు
- ఇన్‌చార్జీలుగా మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్

రైతు సమన్వయ సమితి (ఆర్ఎస్ఎస్) కమిటీల ఏర్పాటుకు కసరత్తు మొదలైంది. ఈ కమిటీల ఏర్పాటుకు విధివిధానాలు, మార్గదర్శకాలను సూచిస్తూ ఆదివారం పొద్దుపోయిన తర్వాత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే వాన కాలం (ఖరీఫ్), యాసంగి (రబీ) సీజన్లలో సాగుచేసే రైతన్న లకు ఎకరానికి రూ.4 వేలు పెట్టుబడి కింద ప్రభుత్వం అందించనున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ముందుగానే రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేయాలన్న నిర్ణయం మేరకు అధికారులకు ఉత్తర్వులు అందాయి. గ్రామస్థాయి కమిటీల్లో ఆ గ్రామంలో ఉండి సాగుచేసే 15 మంది రైతు లకు అవకాశం కల్పిస్తారు. అలాగే మండల, జిల్లాస్థాయిల్లో 24 మంది చొప్పున రైతులతో కమిటీలు వేయనుండగా.. ఈ కమిటీల్లో మూడోవంతు మహిళా రైతులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో సూచించింది. వచ్చే నెల 9 లోగా కమిటీలను పూర్తి చేయాల్సి ఉండగా.. ఈ నెల 31న హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ అన్నిస్థాయిల అధికారులతో సమావేశం నిర్వహించనుంది.

– సాక్షిప్రతినిధి, కరీంనగర్ – వివరాలు 2లో



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

కోనసీమగా కరీంనగర్

- ఎస్సారెస్పీ కాలువలు ఆధునీకరిస్తున్నం
- మధ్యమానేరుతో మానకొండూరు సస్యశ్యామలం
- గౌరవెల్లి, గండిపల్లితో హుస్నాబాద్‌కు సాగునీరు
- ఎల్లంపల్లి ఎత్తిపోతలతో చొప్పదండి, వేములవాడ, మెట్‌పల్లి మేలు
- 18 నెలల్లోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ పనులు పూర్తి
- కరెంటిచ్చాం.. ఎరువులు, విత్తనాలిస్తం
- భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సాక్షి, జగిత్యాల/ధర్మపురి/పెగడపల్లి: ఉమ్మడి కరీంనగర్ జిల్లా త్వరలోనే మరో కోనసీమ గా మారబోతోందని రాష్ట్ర భారీ నీటి పారు దల, మార్కెటింగ్ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికీ నీళ్లు ఇస్తున్నా మనీ.. మిగిలిన పనులు పూర్తి చేసి త్వర లోనే మరిన్ని ఎకరాలకు నీరందిస్తామని ప్రకటించారు. సోమవారం పెగడపల్లి మండల కేంద్రంలో రూ.50లక్షలతో నిర్మిం చిన సహకార బ్యాంకు, వ్యవసాయ మార్కెట్లో రూ.1.50 కోట్లతో నిర్మించిన గోదామును ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్‌తో కలిసి ప్రారంభించారు. అలాగే పెగడపల్లి– గోపాల్‌రావుపేట వరకు రూ.18 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు, మార్కెట్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. ధర్మపురి మండలంలో రూ.32 కోట్లతో 3,400 ఎకరాలకు సాగునీరందించే లా నిర్మించిన తిమ్మాపూర్, రాయపట్నం లిఫ్ట్ ఇరిగే షన్ పథకాలను ప్రారంభించారు. అనంతరం పెగడ పల్లి, ధర్మపురి మండలం రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో నిర్మిస్తున్న మధ్యమానేరు ప్రాజెక్టు పూర్తయితే మాన కొండూరు నియోజకవర్గానికి, గౌరవెల్లి, గండిపల్లి పూర్తయితే హుస్నాబాద్ నియోజకవర్గానికి సాగు నీటికి ఢోకా ఉండదన్నారు. వరదకాలువ నిర్మాణ పనులు, మరమ్మతులు పూర్తయితే చొప్పదండి, జగిత్యాల, ధర్మపురి, మెట్‌పల్లి మండలాలు సస్యశ్యా మలం కానున్నాయని వెల్లడించారు. ఎల్లంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుతో చొప్పదండి, వేములవాడ తోపాటు మెట్‌పల్లిలోని 1.60 లక్షల ఎకరాలకు సాగు నీరందుతుందన్నారు. టీఆర్ఎస్ అధికారంలో వచ్చిన తొలి ఏడాది ఎల్లంపల్లిలో ఐదు టీఎంసీలు, రెండో ఏడాది పది, మూడోఏడాది ధర్మపురి మండ లం రాయపట్నం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుని 21 టీఎంసీల నీటిని నిల్వ చేశామని – మిగతా 2లో

గురుకులం

వార్డెన్‌కు షోకాజ్

- సగం కడుపునకే భోజనం పెట్టిన ఫలితం
- మైనార్టీ గురుకులాల్లో మెస్ కమిటీలు
- డీఎండబ్ల్యూవో ఇన్‌చార్జి గంటా నరేందర్



సాక్షి, జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల వార్డెన్ అబ్దుల్ అహద్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆ శాఖ ఇన్‌చార్జి అధికారి గంటా నరేందర్ తెలిపారు. ఆదివారం – మిగతా 2లో

కోనసీమగా కరీంనగర్

▶మొదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. రాయపట్నం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసుకుని 30 ఏళ్ల తర్వాత కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి.. గోపాల్‌రావు పేట చెరువులను నింపిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. మంథని కాళేశ్వరం ఫారెస్ట్ క్లియరెన్స్ అనుమతులు త్వరలోనే రానున్నాయని, ఫలితంగా ఆ నియోజకవర్గంలో 40వేల ఎకరాలకు నీళ్లిస్తామని తెలిపారు. రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణతోపాటు ఎత్తు పెంచి ప్రతి ఆయకట్టుకూ సాగునీరందించడమే టీఆర్ఎస్ ప్రభుత్వ సంకల్పమన్నారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ పనులు కేవలం 18 నెలల్లోనే పూర్తి చేసి రికార్డు సృష్టించబోతున్నామని వివరించారు. గత పాలకులు ప్రాజెక్టులను సమస్యల చట్రంలో ఇరికించిపోయారని, వాటిని పరిష్కరించి, నీళ్లిచ్చేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని వివరించారు. పూర్వ కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని, రామగుండం ఆయకట్టుకు నీళ్లిచ్చేలా ఎస్సారెస్పీ కాలువలను ఆధునీకరించి.. మరమ్మతు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పెగడపల్లి మండలం లింగాపూర్ పెద్ద చెరువుకు పైప్‌లైన్ వేసి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే మార్కెట్ అభివృద్ధికి రూ.కోటి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కాళేశ్వరంలో భాగమవుతున్నందున వచ్చే ఏడాది నుంచి తిమ్మాపూర్, రాయపట్నం రైతులకు రెండు పంటలకు నీళ్లందిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే.. ఎల్లంపల్లి ఇకపై నిండుకుండలా ఉండబోతోందని తెలిపారు. రైతులకు కరెంటు.. ఎరువులు.. విత్తనాలు.. ఇచ్చి వారికి అండగా ఉంటున్నామని, మహిళలు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవడంతోపాటు కేసీఆర్‌కిట్ ద్వారా లబ్ధిపొందాలన్నారు.

బతుకమ్మలోపే వడ్డీలేని రుణాలు

బతుకమ్మ పండుగ లోపే మహిళలకు వారివారి ఖాతాల్లో వడ్డీలేని రుణాలు జమ చేస్తామని


సమావేశానికి హాజరైన మహిళలు

మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళలకు వడ్డీలేని రుణాలు అందక చాలా కాలమైందన్నారు. ఆడబిడ్డలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారన్నారు. ఈ మేరకు స్వయంగా సీఎం కేసీఆర్ ఆర్థిక ముఖ్యకార్యదర్శితో మాట్లాడారని గుర్తుచేశారు.

వ్యతిరేకంకాకుంటే ఎందుకు అడ్డుకున్నారు

ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకం కాదంటున్న కాంగ్రెస్ నేతలు ముందుగా పెద్దపల్లిలో నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణను ఎందుకు అడ్డుకునే ప్రయత్నం చేశారో సమాధానం చెప్పాలని ఎంపీ బాల్క సుమన్ ప్రశ్నించారు. కాళేశ్వరం పూర్తయితే కొందరికి పుట్టగతులుండవనే ఇలా రైతుల నోట్లోమట్టి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.1.16 కోట్లు కేటాయిస్తానని, ఇందులో పెగడపల్లి మండలానికి రూ.30లక్షలు ఇవ్వాలని కొప్పుల ఈశ్వర్‌ను కోరారు.

టీఆర్ఎస్‌దీ జలయజ్ఞమే..

కోటి ఎకరాలకు నీళ్లిచ్చేలా టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో జలయజ్ఞం చేపడుతోందని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఇప్పటికే మూడున్నరేళ్ల కాలంలో చిన్న ప్రాజెక్టులు అనేకం పూర్తిచేశామని, మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజలకు జీవనాధారంగా మారనుందని తెలిపారు. ప్రజలకు ఏం కావాలో ప్రభుత్వం గుర్తించి మరీ అలాంటి కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెడుతోందన్నారు.

తెలంగాణ పదవుల కోసం తెచ్చుకోలేదు

తెలంగాణను పదవుల కోసం తెచ్చుకోలేదని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలి అనే కృతనిశ్చయంతోనే సీఎం కేసీఆర్ ఉన్నారని జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అన్నారు. ఇందు కోసం అహర్నిశలు పని చేస్తున్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరం ముందుందామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను చూసి మిగతా రాష్ట్రాలు ఆశ్చర్యపోతున్నాయన్నారు.

త్వరలోనే బంగారు తెలంగాణ

టీఆర్ఎస్ అధికారంలోకొచ్చినప్పటి నుంచి రాష్ట్రం ఎన్నో విప్లవాత్మక.. ప్రతిష్టాత్మక పథకాలు, కార్యక్రమాలతో ముందుకెళ్తోందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలు.. ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేశారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు పూర్తయితే రాష్ట్రం ఎనలేని పురోగతిని సాధిస్తుందని వెల్లడించారు. వీటన్నిటినీ గమనిస్తే త్వరలో బంగారు తెలంగాణ సాధ్యమని స్పష్టం చేశారు.

శ్రీకాంత్‌కుటుంబానికి న్యాయం చేయాలి


ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

జగిత్యాలటౌన్: ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీరాజ్ ఉన్నతాధికారి ఈఈ రఘువీరారెడ్డి వేధింపులతో చనిపోయిన వెల్గటూర్ మండలం ఎండపల్లికి చెందిన దేవి శ్రీకాంత్ కుటుంబానికి న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో తహసీల్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్యకు కారకులైన ఉన్నతాధికారులను విధుల నుంచి తప్పించి.. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అటుకుల జాన్సన్, దర రమేష్, బండ శంకర్, బాలే శంకర్, కాయితి శంకర్, బదుగు రాజేందర్, కత్తిపల్లి దుర్గయ్య, కిషోర్, దుమాల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కవులకు పుట్టినిల్లు తెలంగాణ

- ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు

జగిత్యాల: కవులకు పుట్టినిల్లు తెలంగాణ అని, జగిత్యాలలో అనేకమంది కవులు ఉన్నారని ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గీతాభవన్‌లో జాగృతి కవితాంజలి పేరుతో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాహిత్య సంపదను ప్రపంచానికి చాటేందుకు జాగృతి అధ్యక్షురాలు, ఎంపీ కవిత 31 జిల్లాల్లో కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాకే కవులు, కళాకారులకు నిజమైన గౌరవం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సుమారు 76 మంది కవులు పాల్గొన్నారు. కవి దాస్యం సేనాధిపతి, చరిత్రకారుడు జైశెట్టి రమణయ్య, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి, జిల్లా కన్వీనర్ చెల్లపల్లి అమర్‌దీప్‌గౌడ్, అధికార ప్రతినిధి బైరం హరికిరణ్, వివిధ విభాగాల కన్వీనర్లు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ

జగిత్యాలలో డెంగీ

జగిత్యాల: జగిత్యాలలోని అమీన్‌పురకు చెందిన ఖలీలొద్దీన్(43) అనే వ్యక్తికి డెంగీ సోకింది. 3రోజుల క్రితం జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లగా.. డెంగీ జ్వరంగా గుర్తించారు. ఖలీలొద్దీన్‌కు డెంగీ సోకిందని, వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆస్పత్రికి మెయిల్ చేశారు. ప్రస్తుతం ఖలీలొద్దీన్ చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. డెప్యూటీ డీఎంహెచ్‌వో జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఇందులో ముగ్గురు వైద్యులు, నలుగురు హెల్త్‌సూపర్‌వైజర్లు, 15 మంది హెల్త్ అసిస్టెంట్లు, 10 మంది ఏఎన్‌ఎంతో క్యాంప్ ఏర్పాటు చేయనున్నారు.

త్వరలోనే కమిటీలు..

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

రెవెన్యూ ప్రక్షాళన, సమగ్ర భూసర్వే, రైతు సమన్వయ సమితిల ఏర్పాటు కార్యక్రమాలకు సీఎం కేసీఆర్ జిల్లాల వారీగా ఇన్‌చార్జీలను నియమించారు. ఇంతకుముందే ఈనెల 26న హైదరాబాద్ ప్రగతిభవన్‌లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించిన సీఎం.. భూ సర్వే, రైతు సమన్వయ సమితిల ఏర్పాటుపై వివరించారు. వచ్చే నెల 1 నుంచి 9 వరకు స్థానికంగా ఉండాలని కూడా ఆదేశించారు. ఈ మేరకు కమిటీల ఏర్పాటుకు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు ఐటీ, పురపాలకశాఖల మంత్రి కె.తారకరామారావులకు బాధ్యతలు అప్పగించారు. వీరే ఆయా జిల్లాల్లో గ్రామస్థాయి నుంచి మండల, జిల్లాస్థాయిల వరకు రైతు సమన్వయ సమితి కమిటీల సభ్యులు, రైతుల పేర్లు సిఫారసు చేస్తారు. కమిటీల సభ్యులను ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిన నియమించనుండగా, ఇన్‌చార్జీలుగా ఉన్న మంత్రులు సూచించిన వారికే కమిటీల్లో ప్రాతినిధ్యం దక్కనుంది. ఈ ప్రక్రియలో ఆయా జిల్లాల కలెక్టర్లు నోడల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ చేయనున్నారు. ఇదిలా ఉండగా పూర్వ కరీంనగర్ పరిధిలోని కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మొత్తం 61 మండలాల్లో 1,029 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు రెవెన్యూ గణాంకాలు చెప్తున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల్లో మొత్తం 16,695 మందికి సభ్యులుగా నామినేటెడ్ ద్వారా అవకాశం దక్కనుంది.

వచ్చే నెల 9లోగా ఆర్ఎస్ఎస్ కమిటీలు..
నేడు ఉమ్మడిజిల్లా ప్రజాప్రతినిధుల భేటీ

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సెప్టెంబర్ ఒకటి నుంచి 9 వరకు భూసర్వే పూర్తయ్యే వరకు నియోజకవర్గాల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇటీవల సూచించిన విషయం తెలిసిందే. వచ్చే నెల 9లోగా గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను కూడా వేయాలని ఆదేశించడంతో ప్రజాప్రతినిధులు పల్లెబాట పడుతున్నారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో నాలుగు జిల్లా, 61 మండల, 1029 గ్రామ కమిటీలను నియమించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లాలో రైతు అవగాహన సదస్సు నిర్వహించిన మంత్రి ఈటల రాజేందర్, మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం ఏర్పాటు చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగే ఈ సమావేశానికి అందరూ హాజరు కావాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు మంత్రి కార్యాలయవర్గాలు సమాచారం అందించాయి.

గురుకులం వార్డెన్‌కు షోకాజ్

▶మొదటిపేజీ తరువాయి

మధ్యాహ్నం మూడు గంటల వరకూ భోజనం అందక విద్యార్థులు ఆకలితో అలమటించారు. విషయాన్ని 'ఆకలికేకలు' శీర్షికన 'సాక్షి' వెలుగులోకి తేవడంతో నరేందర్ స్పందించారు. మైనార్టీ కార్యాలయం సూపరింటెండెంట్ మహమూద్ అలీ అఫ్సర్‌ను గురుకులానికి పంపి నివేదిక కోరారు. దాని ఆధారంగా గురుకులం వార్డెన్‌కు షోకాజ్ ఇచ్చారు. భోజనం ఆలస్యంగా వడ్డించడానికి కారణం..? నగం కడుపునకే ఎందుకు పెట్టారు.? మీడియాకు ఫిర్యాదు చేసిన విద్యార్థులను బెదిరించాల్సిన అవసరం ఏం వచ్చింది..? అనే ప్రశ్నలకు జవాబివ్వాలని అందులో పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ మన్సూర్ సైతం సోమవారం గురుకులాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలను స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లోని మైనార్టీ గురుకులాల్లో మెస్ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు గంటా నరేందర్ తెలిపారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత, పరిమాణం, ఇస్తున్న సమయం, మెనూ తెలుసుకునేందుకు కమిటీలు ఉపయోగపడతాయన్నారు. తరగతికి ఒకరి చొప్పున ఒక్కో గురుకులంలో ముగ్గురు, నలుగురితో ప్రత్యేక కమిటీలు వేశామన్నారు.

కరాటేలో బంగారు పతకాలు

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): మండల కేంద్రానికి చెందిన కరాటే విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లోని అంబర్‌పేట స్టేడియంలో నిర్వహించిన 33వ నేషనల్ షోటోకాన్ కరాటే చాంపియన్‌షిప్‌లో పాల్గొని బంగారు పతకాలు, ప్రశంసపత్రాలు సాధించారు. కరాటే మాస్టర్, జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎస్.ప్రవీణ్ ఆధ్వర్యంలో 13 మంది విద్యార్థులు పాల్గొనగా.. డి.జోష్నిక, రోహిత్, పవన్, నితీష్, సాయిప్రసాద్, వికాశ్, హరిహరణ్, నితిష్ బంగారు పతకాలు సాధించారు. ఎం.నిఖిల్, ధీరజ్, అవినాష్, నవీన్ వెండి పతకాలు సాధించారు. వీరికి హైదరాబాద్ జీహెచ్ఎంసీ కమిషనర్ జి.జనార్దన్‌రెడ్డి, తరుణ్‌జోషి పతకాలతోపాటు ప్రశంసపత్రాలు అందించారు. విద్యార్థులను కరాటే మాస్టర్ ప్రవీణ్ అభినందించారు.


పతకాలు సాధించిన విద్యార్థులు

సెలవులో కలెక్టర్

జగిత్యాల: జిల్లా కలెక్టర్ శరత్ రెండురోజులు సెలవుపై వెళ్లారు. ఆయన ఈనెల 30న తిరిగి విధుల్లో చేరనున్నారు. వ్యక్తిగత కారణాలపై సెలవుపై హైదరాబాద్ వెళ్లినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు.

suicide

మనస్తాపంతో వృద్ధురాలి బలవన్మరణం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): భర్త అనారోగ్యంతో బాధపడుతుండడం చూడలేక భార్య మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. ఎల్లారెడ్డిపేటకు చెందిన గుండారపు గాలవ్వ(60) అనే వృద్ధురాలు పలు ఆసుపత్రులు తిరిగినా భర్త ఆరోగ్యం బాగవడం లేదని సోమవారం ఇంట్లో పురుగుల మందు తాగింది. భర్త వెంకట్‌రెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందింది. మృతురాలి కుమారుడు కృష్ణారెడ్డి సింగిల్ విండో చైర్మన్. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవమానం భరించలేక..

కొడిమ్యాల(చొప్పదండి): దొంగతనం నేరం మోపారన్న అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. నల్లగొండ గ్రామానికి చెందిన కూన లచ్చయ్య ఇనుప నాగలి 4 నెలల క్రితం పోయింది. నాగలిని అదే గ్రామానికి చెందిన కూన కొంరయ్య దొంగలించగా చూశామని కూన రవి, కూన లచ్చయ్య నేరం మోపారు. దీంతో కొంరయ్య(46) ఆదివారం రాత్రి పురుగుల మందు తాగాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపారు.

కడుపు నొప్పి తాళలేక..

జూలపల్లి(పెద్దపల్లి): పెద్దాపూర్ అనుబంధ గ్రామమైన కల్లెంరెడ్డిపల్లెకు చెందిన బొడ్డెల్ల రేణుక(18) కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకుంది. అధిక సంతానంతోపాటు పేదరికంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబంలో చికిత్సకు సరైన డబ్బులు లేక స్థానికంగా చికిత్స పొందుతోంది. కడుపు నొప్పి అధికమై భరించలేక ఇంట్లో పురుగు మందు తాగగా.. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం మృతిచెందింది. ఆమె తల్లి కాచమ్మ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదం.. విషాదం

కాలేజీకి వెళ్తూ మృత్యుఒడిలోకి..

- ➩ బైక్‌ను ఢీకొన్న టిప్పర్
- ➩ బాలుడి దుర్మరణం
- ➩ మరొకరికి తీవ్ర గాయాలు

పాలకుర్తి(రామగుండం): కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇట్టవేని సదయ్య–స్వరూప దంపతులకు శ్రీనివాస్(19), కుమార్(16), దేవేందర్(13) సంతానం. సదయ్య మూడేళ్ల క్రితం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లాడు. దీంతో స్వరూప స్థానికంగా వ్యవసాయం చేస్తూ కుమారులతో కలిసి జీవిస్తోంది. ముగ్గురు కుమారుల్లో రెండో కుమారుడు కుమార్ మొదటి నుంచి చురుకైనవాడు. తల్లికి అన్ని పనుల్లో ఆసరాగా ఉండేవాడు.

పది రోజుల క్రితమే..

పదోతరగతి పూర్తి చేసుకున్న కుమార్ పది రోజుల క్రితమే పెద్దపల్లిలోని ఓ ప్రైవేటు ఐటీఐ కాలేజీలో చేరాడు. కాలేజీకి వెళ్లేందుకు బస్సు కోసమని గ్రామ స్టేజీ వద్దకు వచ్చాడు. అప్పటికే బస్సు వెళ్లిపోవడంతో నిరీక్షిస్తున్నాడు. ఇంతలో గ్రామానికి చెందిన గోంద్ర లింగయ్య తన ద్విచక్రవాహనంపై పెద్దపల్లికి వెళుతున్నాడు. గమనించిన కుమార్ స్టేజీ వద్ద లిఫ్ట్ అడిగి ఎక్కాడు. అనంతరం బైక్ ముందుకు కదులుతున్న తరుణంలోనే వెనకనుంచి వేగంగా వచ్చిన టిప్పర్ బైక్‌ని ఢీకొట్టడంతో బైక్‌తో సహా వారు రోడ్డుపై పడిపోయారు. వారిపైనుంచి అది దూసుకెళ్లడంతో కుమార్ తల భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే దుర్మరణంపాలయ్యాడు. లింగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. బసంత్‌నగర్ 108 సిబ్బంది చికిత్స నిమిత్తం లింగయ్యను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది.



రహదారిపై గ్రామస్తుల ఆందోళన



కుమార్(ఫైల్)

‘ తండ్రి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లాడు. ఇంటి వద్ద తల్లికి ఆసరాగా ఉంటున్న కొడుకు ఇటీవలే కోటి ఆశలతో కాలేజీలో చేరాడు. కాలేజీకి వెళ్లేందుకు సిద్ధమై బస్సు కోసం బస్టాండ్‌కు వచ్చాడు. అప్పటికే బస్సు వెళ్లిపోవడంతో లిఫ్ట్ అడిగి బైక్ ఎక్కాడు. ఒక్క నిమిషం అయిందో లేదో వెనకనుంచి వేగంగా వచ్చిన టిప్పర్ మృత్యుశకటంగా మారి వారిపై నుంచి దూసుకెళ్లింది. సంతోషంగా కాలేజీకి బయలుదేరిన ఆ బాలుడు అంతలోనే అనంతలోకాలకు వెళ్లిపోయాడు. హృదయ విదారకమైన ఈ సంఘటన పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామ స్టేజీ వద్ద సోమవారం జరిగింది. ’

మిన్నంటిన రోదనలు

మృతదేహం వద్ద మృతుడి తల్లి, సోదరులు విలపించిన తీరు కలచివేసింది. లేత వయస్సులోనే అకాల మరణం చెందిన కుమార్‌ను చూసి గ్రామస్తులంతా రోదించారు. దీంతో కొత్తపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

లారీ కోసం ఆందోళన

లారీని గుర్తించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించేందుకు వచ్చిన బసంత్‌నగర్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. లారీని గుర్తించేవరకు శవాన్ని తీసేది లేదని గ్రామ మహిళలు, యువకులు రోడ్డుకు అడ్డంగా బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ధర్మారం ఎస్సై బాబురావు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా.. వారు వినిపించుకోలేదు. చివరకు అదే రహదారిపై సమీపంలోని రామారావుపల్లి గ్రామ కూడలిలో ఉన్న సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా పోలీసులు చొప్పదండి ప్రాంతం నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కంకర తరలిస్తున్న ఓ కంపెనీకి చెందిన లారీగా గుర్తించి మంథని సమీప ప్రాంతంలో దాన్ని పట్టుకుని బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం గ్రామస్తులు మృతుడి కుటుంబానికి రూ.10లక్షల పరిహారమివ్వాలని డిమాండ్ చేస్తూ రహదారిపై టెంట్ వేసి బైఠాయించారు.

పోలీసుల హామీ

పెద్దపల్లి ఎస్సై జగదీష్‌తోపాటు డిస్ట్రిక్ గార్డులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. కేశోరాం సిమెంట్ పర్మినెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశికహరి లారీ యజమానితో ఫోన్లో మాట్లాడారు. మృతుడి కుటుంబానికి పరిహారం చెల్లించాలని కోరగా.. చర్చలకు ఒప్పుకున్నారు. పోలీసుల హామీ మేరకు గ్రామస్తులు మృతదేహాన్ని మార్చురీకి తరలించేందుకు అంగీకరించారు. అనంతరం మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

విధులు ముగించుకొని వస్తూ అనంతలోకాలకు..

- రోడ్డు ప్రమాదంలో వాచ్‌మెన్ మృతి

శంకరపట్నం(మానకొండూర్): శంకరపట్నం మండలం ఏరడపెల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు గాయాలతో బయటపడ్డారు. ఏరడపెల్లి గ్రామానికి చెందిన దూడం రాజమౌళి(47), కనకం భూపతి తిమ్మాపూర్ మండలం శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. కాలేజీలో విధులు ముగించుకొని బైక్‌పై తిమ్మాపూర్ నుంచి ఏరడపెల్లి వస్తున్నారు. శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న బైక్.. కనకం భూపతి మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్ వెనక కూర్చున్న దూడం రాజమౌళి రోడ్డుపై పడ్డాడు. ఏరడపెల్లి గ్రామానికి చెందిన కొయ్యడ రాములు ట్రాక్టర్ రాజమౌళిపై నుంచి దూసుకెళ్లింది. రాజమౌళి తీవ్రంగా గాయపడగా.. కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు.

యజమాని ఇంటి ఎదుట ఆందోళన

రాజమౌళి మృతికి ట్రాక్టర్ యజమాని కొయ్యడ రాములు కారణమంటూ సోమవారం రాజమౌళి మృతదేహాన్ని ట్రాక్టర్ యజమాని ఇంటి ఎదుట ఉంచి బంధువులు, గ్రామస్తులు ఆందోళన చేశారు. రాజమౌళి పద్మశాలి కులస్తుడు కావడంతో టేలర్ వృత్తి చేపట్టాడు. గ్రామంలో టేలర్ వృత్తి ఆదరణ లేక కుటుంబ పోషణకు కొన్నేళ్లు గ్రామాలు తిరిగి చీపుర్లు అమ్ముకున్నాడు. రాజమౌళికి భార్య శోభ, కూతుళ్లు రజిత, సుప్రియ ఉన్నారు. పెద్ద కూతురు రజిత వివాహం 2014లో జరిగింది. ఏడాదిగా తిమ్మాపూర్ మండలం శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కాలేజీలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన కనకం భూపతి సైతం కాలేజీలో వాచ్‌మెన్‌గా పని చేస్తుండగా.. తిగిరి ఇంటికి వస్తుండగా రాజమౌళి మృతిచెందాడు. ట్రాక్టర్ యజమాని పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మృతదేహంతో ఆరు గంటలు ఆందోళన చేశారు. పోలీసులు, గ్రామస్తులకు తోపులాట జరిగింది. మృతుడి భార్య, కూతుళ్లతో హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్, ఎస్సై శ్రీను మాట్లాడారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేస్తామని, పరిహారం ఇప్పించలేమని సీఐ చెప్పారు. బీమా వచ్చేలా న్యాయం చేస్తామనే హామీతో ఆందోళన విరమించారు.



ట్రాక్టర్ యజమాని ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న బంధువులు, గ్రామస్తులు

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గుంటూరు / కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు:

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	05	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	34	750
నందీశ్వర సాధారణ	39	350
రాజేశ్వరపురం ఏసీ	03	750
రాజేశ్వరపురం సాధారాణ	05	350
లక్ష్మీగణపతి	38	250
పార్వతీపురం స్పెషల్	34	500
పార్వతీపురంసాధారణ	42	200
శివపురం	45	150
శంకరపురం	59	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.
– వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	130	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్

అటకెక్కిన పశుబీమా



- ఆసక్తి చూపని పాడి రైతులు
- అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం
- నష్టపోతున్న అన్నదాత

Padi-Panta

జూలపల్లి: రైతుల పశువులు మరణిస్తే వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు బీమా పథకం అటకెక్కింది. రైతు కుటుంబానికి జీవనాధారమైన పాడి పశువులు ప్రమాదవశాత్తు, ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధుల మూలంగా మరణిస్తే బీమా చేసిన పశువుకు పూర్తి విలువ రైతుకు చెల్లిస్తారు. రైతులు తమ పాడి పశువులకు బీమా చేస్తే వారు చెల్లించాల్సిన ప్రీమియంలో సగం ప్రభుత్వమే భరిస్తుంది. 2005–06లో ప్రవేశపెట్టిన ఈ పథకం గురించి రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ప్రభుత్వం కూడా పట్టించుకోవడంలేదు. దీంతో పథకం అమలు నిలిచిపోయింది.

బీమా పథకంలో చూడి పెయ్యల నుంచి పదేళ్లలోపు పశువులకు ఏడాది నుంచి మూడేళ్ల వరకు బీమా చేయబడుతుంది. ఈ పథకం అన్నివర్గాలకు చెందిన రైతులు రెండు పాడి పశువులను మాత్రమే బీమా చేయించుకోవడానికి అర్హులు.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రూ.10వేల విలువైన పశువుకు ఏడాదికి రైతు చెల్లించాల్సిన ప్రీమియం రూ.202, మూడేళ్లకు రూ.455, రూ.20 వేలకు రూ.404, మూడేళ్లకు 910, రూ.30 వేలకు రూ.606, మూడేళ్లకు రూ.1,365లు, రూ.40 వేలకు రూ. 808, రూ.1,820, రూ.50 వేలకు రూ.1010, రూ. 2,276లు, రూ.60వేల ప్రీమియంకు రూ.1212లు, మూడేళ్లకు రూ. 2,731లు ప్రీమియంగా నిర్ణయించారు.

మండలంలోని 9 గ్రామ పంచాయతీ పరిధిల్లో పశువైద్యాధికారుల లెక్కల ప్రకారం గేదెలు 6100, ఆవులు, ఎద్దులు 8896 ఉన్నాయి. మండలంలో కనీసం ఒకటి, రెండు శాతం పశువులకు సైతం బీమా లేదు. పశువులు చనిపోయిన సమయాల్లో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పశు, వ్యవసాయ శాఖల అధికారులతో రైతులకు అవగాహన కల్పించి, అన్ని పశువులకు బీమా చేసేవిధంగా, చనిపోయిన సమయాల్లో పూర్తిస్థాయి బీమా సొమ్ము అందేలా కృషిచేయాలని కోరుతున్నారు.

పశువుల బీమా ప్రస్తుతం అమలులో లేదు



ప్రభుత్వం రాయితీ ద్వారా అందించే పశువుల బీమా పథకం ప్రస్తుతం అమలులో లేదు. 2015–16 సంవత్సరం నుంచి ఎలాంటి బీమా పథకాలు లేకపోవడంతో రైతుల పశువులకు బీమా చేయించుకోవడం లేదు.

– సత్యనారాయణ, పశువైద్యాధికారి, జూలపల్లి




పశువులు



భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు



బాస్కెట్ 'బంగారాలు'

జగిత్యాలటౌన్: బాస్కెట్‌బాల్.. అమెరికాలో అత్యంత ఆదరణ ఉన్న క్రీడ. మన దేశంలోనూ క్రమంగా ఆదరణ పొందుతోంది. ఈ క్రీడలో జగిత్యాల జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తున్నారు.

రైతు బిడ్డ బంగారం

జగిత్యాల పట్టణానికి చెందిన కడకండ్ల సాహిత్య హైదారాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చదువుతోంది. తండ్రి బాపురావు సాధారణ రైతు. ఆయన ప్రోత్సాహంతో బాస్కెట్ బాల్ ఆటలో బంగారు పతకం సాధించింది. సాహిత్య. కరీంనగర్‌లో జరిగిన ఉమెన్స్ నేషనల్ చాంపియన్‌షిప్–2014లో,నిజామాబాద్‌లో జూనియర్ బాస్కెట్‌బాల్ ట్రోఫీ–2015లో, హైదారాబాద్‌లో బాస్కెట్‌బాల్ గేమ్స్–2016లో సత్తా చాటింది. బాస్కెట్ బాల్ ఉమెన్స్ నేషనల్ చాంపియన్‌షిప్–2016లో బంగారు పతకం సాధించింది.


సాహిత్య

జాతీయ క్రీడల్లో సత్తా..

జగిత్యాల పట్టణానికి చెందిన గాజుల సుమిత్ సామ్రాట్ తండ్రి నీరంజన్ కుమార్–తల్లి నీరజ, తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు. సుమిత్ ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, ఎన్ఐఎస్ కోర్సు కూడా పూర్తి చేశాడు. సుమిత్‌కు బాస్కెట్‌బాల్‌పై చిన్ననాటి నుంచి ఆసక్తి ఉండడంతో కోచ్ విశ్వప్రసాద్ ప్రేరణతో నైపుణ్యం పొందాడు. మహారాష్ట్రలో అండర్–14 నేషనల్ బాస్కెట్‌బాల్ పోటీల్లో, తమిళనాడులో అండర్–16 నేషనల్ బాస్కెట్ బాల్ పోటీల్లో, కర్ణాటకలో అండర్–17 నేషనల్ బాస్కెట్‌బాల్ పోటీల్లో, చండీఘర్‌లో అండర్–19 నేషనల్ బాస్కెట్‌బాల్ పోటీల్లో, ఆంధ్ర ప్రదేశ్ జట్టు తరపున ఆడి ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. భువనేశ్వర్‌లో యూనివర్సిటీ స్థాయిలో జేఎన్‌టీయూ జట్టులో ఆడారు. పాండిచేరిలో సీనియర్ నేషనల్ బాస్కెట్ బాల్ ట్రోఫీ–2017లో గెలుపొందాడు.


సుమిత్ సామ్రాట్



జగిత్యాల మండలం కన్నాపూర్ గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. చిన్న వర్షానికే బురదమయం అవుతుంది. ఊరులోకి వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారింది. చర్యలు తీసుకోవాలి. -వినోద్‌కుమార్, జగిత్యాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

గణనాథుని సన్నిధిలో ఎమ్మెల్యే

రాయికల్: మండలంలోని కొత్తపేట గ్రామంలోని యంగ్ బాయ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోపి మాధవి, సర్పంచ్ మీనుగు అంజయ్య, మాజీ ఎంపీటీసీ చింతలపల్లి గంగారెడ్డి, సంఘ నాయకులు శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ప్రసాదం అందజేస్తున్న సభ్యులు →



మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని టీఆర్‌నగర్ సామాజిక సేవా సంఘం సభ్యులు కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి అయ్యేందుకు మెడికల్ కళాశాల దోహద పడుతుందని, నిరుపేద విద్యార్థులకు మెడికల్ విద్య అందుబాటులో ఉంటుందని వైద్యం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో వెన్న సురేశ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పోస్టర్ ఆవిష్కరణ

మేడిపెల్లి: సెప్టెంబర్ 1ని చీకటి దినంగా పాటించాలని కోరుతూ ముద్రించిన గోడ పత్రికను సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో మండల ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఎంఈవో గౌతంకృష్ణారావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కోరుతూ సోమవారం ఎంపీడీవో హరికిషన్‌కు వినతిపత్రం అందజేశారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

న్యూస్ బాక్స్

బీరప్ప ఆలయానికి రూ.10లక్షలు మంజూరు

మేడిపెల్లి: మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర దేవాదాయ శాఖ నుంచి రూ.10లక్షల మంజూరు అయినట్లుగా పత్రాన్ని సర్పంచ్ రాజాగౌడ్ గొల్ల, కుర్మ సంఘ సభ్యులకు అందజేశారు. జెడ్పీ చైర్మన్ తుల ఉమ ఈ నిధుల మంజూరుకు కృషి చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో క్యాతం సోలామాన్, గంగరాజం, సభ్యులు పాల్గొన్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలం పొలాస గ్రామ శివారులోని తేళ్లగుట్ట మట్టిని కొంతమంది అక్రమార్కులు జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. రెవెన్యూ అధికారులు గుట్ట ప్రాంతానికి వెళ్లి చూడగా అక్రమార్కులు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిసింది. దీంతో రెవెన్యూ అధికారులు స్థానిక వీఆర్వోకు మట్టి తరలింపు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దుబ్బరాజన్న ఆలయ కోనేరు వద్ద హరితహారం

సారంగాపూర్: ప్రముఖ పుణ్యక్షేత్రం దుబ్బరాజన్న ఆలయం కోనేరు వద్ద సోమవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు వద్ద హరితహారం ప్రారంభం రోజు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, డీఎఫ్‌వో రమేష్ నాటిన మొక్కల చుట్టూ ఉపాధిహామీ కూలీలు గుంతలను ఏర్పాటు చేశారు. ఈవో కాంతారెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంటు రాజు ఉన్నాడు.

మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి

జగిత్యాల: మున్సిపల్ కార్మికుల జీతాలను పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు అన్నారు. బీఎంఎస్ భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్‌లో పురపాలక సంఘాల పారిశుధ్యం, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల గురించి చర్చలు జరిగాయని, పెంచే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. పెంచేలా చర్యలు తీసుకునేలా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు శంకర్, రాధాకృష్ణ, సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నాణ్యత లోపంతో చెడిపోతున్న రోడ్లు



భీమారం, కాచారం నుంచి రంగాపూర్ రోడ్లను బీటీ చేశారు. ఈ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించి మూడు నెలలకే చెడిపోతున్నాయి. అధికారులు పట్టించుకోవటం లేదు. ఇప్పటికైనా ఇలాంటి రోడ్లపై దృష్టి సారించి తిరిగి నిర్మించాలి.

-మరిపెల్లి స్వామిగౌడ్, కొండాపూర్

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

ప్రభుత్వం నిరుద్యోగుల గురించి పట్టించుకోవటం లేదు. దీంతో నిరుద్యోగులు పనులు లేక కూలీ పనులకు, ఇతర పనులకు పోతున్నారు. దీంతో పాటు ఎస్సీ, బీసీ కార్పోరేషన్ రుణాలు కూడా మంజూరు కావడం లేదు. బ్యాంకు అధికారులు నిబంధనలు పెడుతూ తిప్పుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.



-కారంగుల రాజ్‌కుమార్, కల్వకోట

25న బీసీ ఉద్యమ మూడో దశాబ్ది ఉత్సవాలు

- సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రాజు


మాట్లాడుతున్న శ్రీధర్‌రాజు

కరీంనగర్‌సిటీ: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1988 నుంచి ఇప్పటివరకు జరిగిన బీసీ ఉద్యమ మూడు దశాబ్దాల ఉత్స వాలను సెప్టెంబర్ 25న ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రాజు, జిల్లా అధ్యక్షుడు సింహరాజు కోదం డరాములు తెలిపారు. మూడు దశాబ్దాల ఉద్యమాలతో కూడిన బీసీ గర్జన ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక సంచికలో ఇప్పటివరకు జరిగిన ప్రతి బీసీ ఉద్యమం సాధించిన విజయాలు, ఉద్యమంలో పాల్గొన్నవారి వివరాలతో సంచికను రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక బీసీ గర్జనలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బీసీ ప్రజాప్రతిని ధులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, మాజీ బీసీ ప్రజాప్రతిని ధులందరి అభిప్రాయాలను ఉంచుతామన్నారు. ఉత్సవాలకు త్వరలోనే నిర్వహ ణ కమిటీని అన్ని జిల్లాల బీసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు విష్ణు, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రణధీర్‌సిం గ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

30న ప్రవేశ పరీక్ష

రామగుండం: కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయాల్లో 94 సీట్లను భర్తీ చేయనున్నట్లు సోమవారం రీజినల్ కోఆర్డినేటర్ ఆర్.అనంతలక్ష్మి తెలిపారు. 2017–18వ విద్యాసంవత్సరంలో 5వతరగతిలో విద్యనభ్యసించే బాలికలు ఈనెల 30న కరీంనగర్‌లోని చింతకుంటలో ఉదయం 10గంటలకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని సూచించారు. సాయంత్రం 4గంటలకు ఎంపిక ఉంటుందన్నారు.

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన సర్కార్

పీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్


మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

సుల్తానాబాద్(పెద్దపల్లి): రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని కరీంనగర్ మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలకేంద్రంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. 13, 14 ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు కేటాయించగా.. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు మళ్లించుకుందని ఆరోపిం చారు. 73, 74 రాజ్యాంగ సవరణ పంచాయతీరాజ్ ప్రజాప్రతినిధుల హక్కులు, విధులు కేటాయించాయని, వాటిని సర్కార్ నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. సీనరేజ్ నిధులతోపాటు పలు రకాల నిధులను పంచాయతీల్లో జమ చేయ కుండా ఫీజింగ్ పేరిట ప్రజాప్రతినిధులను ఇబ్బంది లకు గురి చేస్తోందని ఆరోపించారు. కరీంనగర్ మెడి కల్ కాలేజీ కోసం పోరాటం చేయడంతో ప్రభుత్వంలో కద లిక వచ్చిందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాగానే వారం రోజుల్లో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేస్తామని అన్నారు. సింగరేణి ఎన్నికల్లో గతంలో ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటి నెరవే రలేదని అన్నారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం రమేశ్, యూత్ మండల అధ్యక్షుడు బొంగోని అనిల్‌గౌడ్, నాయకులు పొన్నం సత్యంగౌడ్, శంకర్ పాల్గొన్నారు.

‘కళలు’ పల్లెల నుంచి ఆవిర్భవించినవే

- జిల్లా సమాచార ఉప సంచాలకుడు వెంకటేశ్వర్‌రావు

వీణవంక(హుజూరాబాద్): జానపద కళలన్నీ పల్లెల నుంచే ఆవిర్భవించాయని జిల్లా సమాచార ఉప సంచాలకుడు వెంకటేశ్వర్‌రావు అన్నారు. సాంస్కృ తిక సంస్థలు, కళాకారుల సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చల్లూరు గ్రామంలో గల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వేడుకలు నిర్వహించారు. 30ఏళ్లుగా జిల్లా సాంస్కృ తిక కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, గ్రామీణ ప్రాంతం లోని కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయ మన్నారు. అంతకుముందు కళాకారుల ఆధ్వర్యంలో చల్లూరులో భారీ ర్యాలీ చేపట్టారు. కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లోని 30మంది కళాకారులను ‘గ్రామీణ కళాసమాఖ్య’ అవార్డులతో సత్కరించారు. జిల్లా సాంస్కృతిక సంస్థల సమాఖ్య అధ్యక్షుడు వైఎస్‌శర్మ, రంగస్థల జిల్లా అధ్యక్షుడు సుధాకర్, డివిజన్ కళాకారుల జేఏసీ అధ్యక్షుడు తాండ్ర శంకర్, ఎంపీపీ కర్ర జయ, ఎంపీ డీవో భాస్కర్, రచయితలు దేవేందర్, నాగేంద్ర శర్మ, వడ్నాల కిషన్, సర్పంచ్ కాదాసు రాజమల్లయ్య, ఉప సర్పంచ్ ఎనగంటి శ్రీనివాస్, నృత్య కళాకారులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్, హ్యాండ్‌బాల్ పోటీలు


తలపడుతున్న క్రీడాకారులు

కరీంనగర్‌స్పోర్ట్స్: కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల కళాశాలల క్రీడాసమాఖ్యల ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అండర్–19 బాల బాలికల వాలీబాల్, హ్యాండ్‌బాల్, టెన్నీకాయిట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి పెద్దఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. వాలీబాల్ పోటీల్లో 26, హ్యాండ్‌బాల్‌లో 26 జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ బాలికల విభాగంలో సహస్ర కళాశాల, కరీంనగర్ ప్రథమ, చింత కుంట ద్వితీయ, బాలుర విభాగంలో రుక్మాపూర్ ప్రథమ, గంగాధర ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుధాక ర్, ఎస్జీఎఫ్ కార్యద ర్శి నాగేశ్వర్‌రావు బహుమతులు అందజేశారు. పీడీలు వీరేశం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూడో జట్లు ఇవే..

కరీంనగర్‌స్పోర్ట్స్: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని సాయిమా నేరు పాఠశాలలో నిర్వహించిన కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల జూడో జట్లు ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపిక చేసినట్లు జిల్లా జూడో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనం తరెడ్డి, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులు ఈనెల 30లోపు తమ ఒరిజినల్ ఆధార్ కార్డులను జూడో కోచ్ రవిమాత్రేకు అందజేయాలని తెలిపారు.

బాలికల జట్టు : హస్వికి(20కేజీ), వైష్ణవి(30కేజీ), పి.నవ్య(30కేజీ), ఎ.లక్ష్మీప్ర సన్న(35కేజీ), బి.నవ్య(40కేజీ), ఎం.రమ్య(44కేజీ), ఎ.అక్షయ(40కేజీ), వి.క విత(44కేజీ), ఆర్.శ్రావణి(44కేజీ), జె.రేఖ(44కేజీ), బి.రాజేశ్వరి(48కేజీ), పి.ర మ్య(48కేజీ).

కోచ్, మేనేజర్: ఎల్.వి.రమణ, ఎం.శ్రీధర్‌కుమార్

బాలుర జట్టు :వి.రాహుల్(25కేజీ), పి.శివకుమార్(35కేజీ), టి.శివకుమార్ (35కేజీ), వై.భానుచంద్ర(40కేజీ), ఎ.ఆదికేశవ(45కేజీ), బి.జైరాజ్(48కేజీ), టి.అరుణ్(50కేజీ), సీహెచ్ దినేష్(55కేజీ), హర్షవర్ధన్(55కేజీ), కె.శేఖర్‌రెడ్డి (50కేజీ), కె.కళ్యాణ్(55కేజీ), ఎ.వినోద్(55కేజీ)

కోచ్, మేనేజర్: రవిమాత్రే, జి.సుధాకర్

సీఐడీ విచారణ




కరీంనగర్‌క్రైం: రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనపై సీఐడీ విచారణ చేపట్టింది. బాధితులు డీజీపీ అనురాగ్‌శర్మకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐజీ షికాగోయల్ కరీంనగర్‌లోని సీఐడీ కార్యాలయంలో బాధిత కుటుంబాల నుంచి వాంగ్మూలం సేకరించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా తంగెళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను సీఐడీ ఐజీ షికాగోయల్ విచారణ జరిపారు. కరీంనగర్‌లోని సీఐడీ కార్యాల యంలో బాధిత జూలై 2న జిల్లెల్ల క్రాసింగ్ వద్ద జరిగిన ఘటన.. పోలీసులు బాధితులను ఎప్పుడు తీసుకెళ్లారు.. తదితర అంశాలపై ఆరు కుటుంబాలకు చెందిన వారి నుంచి పూర్తి వివరాలు సేకరించారు. దాదాపు ఐదు గంటల పాటు బాధిత కుటంబాల వాంగ్మూలాన్ని సేకరించిన షికాగోయల్ విచార ణలో భాగంగా కరీంనగర్‌కు వచ్చామని.. బాధితుల నుంచి వివరాలు సేక రించామని మీడియాకు చెప్పారు. అయితే.. అధికారికంగా మాత్రం ఆమె మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. బాధిత కుటుంబానికి చెందిన దేవయ్య మాట్లాడుతూ పోలీసులు పెట్టిన చిత్రహింసలతో తమ పిల్లలు జీవనం సాగించడమే కష్టంగా ఉందని అన్నారు.

30న సర్టిఫికెట్ల పరిశీలన

శాతవాహనయూనివర్సిటీ: కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో 2017–18 విద్యాసంవత్సరానికి పీజీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈనె ల 30న సర్టిఫికెట్ల పరిశీలన పక్రియ ఉంటుందని, వెబ్ ఆప్షన్లు ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు అవకాశం ఉన్నట్లు కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొ ఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్లు వై.వెంకయ్య, టి.రాజకొమురయ్య తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల ప్రక్రి యలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరు కానివారు ఇప్పుడు హాజరు కావాలని సూచించారు. మొదటి దశలో సీటు పొందిన విద్యార్థులు 30 నుంచి వచ్చేనెల 3 వరకు కళాశాల మార్చు కోవాలని తెలిపారు. మొదటి దశలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైనవారు ఇప్పుడు హాజరవ్వాల్సిన అవసరం లేదని, నేరుగా ఆప్షన్లు పెట్టుకోవచ్చ న్నారు. వెబ్ ఆప్షన్లు ముగిసిన తర్వాత వారికి సీట్ల కేటాయింపు అవకాశం ఉంటుందని వెల్లడించారు. మార్చు కున్న విద్యార్థులకు ఎస్ఎంఎస్ ద్వారా లేదా కేయూ పీజీసెట్ 2017 వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కళాశాలలు మార్చుకున్న విద్యార్థులు స్లైడింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుందన్నారు. సీటు పొందిన విద్యార్థులు కళాశాలల్లో ఫీజు చెల్లించి తరగతులకు హాజరు కావాలని సూచించారు.



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇల్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్‌వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ

సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రదానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41, 337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.





అలుపెరగని



పరుగు పెడితే పతకమే..

- జాతీయక్రీడల్లో రాణిస్తున్న ఎండపల్లి చిన్నారులు

వెల్గటూరు(ధర్మపురి): పరుగే ప్రాణంగా ట్రాక్‌పై దిగితేనే వింటి నుంచి విడిచిన బాణంలా గమ్యాన్ని చేరుతూ పథకాల పంట పండిస్తున్నారు వెలగటూర్ మండలం ఎండపల్లి చిన్నారులు. అలాగని వారంతా ఎక్కడో పట్నంలో ఉండి చేయితిరిగిన గురువుల మధ్యన శిక్షణ పొందలేదు. స్థానిక హైస్కూల్లో చదువుతూ జాతీయక్రీడాకారుడైన బైకని కొమురయ్య ఆధ్వర్యంలో గ్రామ శివారులో ఉన్న బైపాస్‌రోడ్డునే ట్రాక్ కాగా మార్చుకున్నారు. చిన్నపాటి స్కూల్ గ్రౌండే శిక్షణ కేంద్రంగా శిక్షణ పొంది జాతీయస్థాయిలో రాణిస్తూ పరుగుల వీరులుగా గుర్తింపు సాధిస్తున్నారు.

క్రీడా గ్రామంగా ఎండపల్లి

జాతీయస్థాయిలో ఎండపల్లి క్రీడాగ్రామంగా గుర్తింపు సాధించింది. ఎండపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థుల వాలీబాల్ ప్రతిభ మూడు దశాబ్దాలుగా జిల్లా వాసులకు సుపరిచితమే. ఇటీవల జాతీయ క్రీడాకారుడు బైకని కొమురయ్య ప్రోత్సాహంతో గ్రామం నుంచి మెరికల్లాంటి పరుగల చిరుతలు వెలుగులోకి వచ్చారు. వారు క్రాస్‌కంట్రీ, రేస్‌వాకింగ్ రిలే అథ్లెటిక్స్‌రన్నింగ్‌లో ఏస్థాయి పోటీలయినా సరే పథకాలు సాధించటమే వారి లక్ష్యం.

జాతీయస్థాయికి ఎదగాలి..



పరుగు పందెంలో ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి నిత్యం శిక్షణ ఇస్తున్నా. నేను ధర్మారం మోడల్‌స్కూల్లో పీఈటీగా పని చేస్తున్నాను. ఎండపల్లి క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుటమే నా లక్ష్యం.

– బైకని కొమురయ్య, జాతీయ క్రీడాకారుడు, కోచ్



ట్రాక్‌పై ఎక్కితే పతకం సాధించుడే

ఇంటర్ చదువుతున్న శ్రీకాంత ట్రాక్‌పై ఎక్కితే పతకం ఖాయం. నిరుపేద కుటంబం నుంచి వచ్చిన ఇతనికి పరుగు పందెంపై ఉన్న శ్రద్ధ పట్టుదల సాయ్ సెలక్షన్స్ వరకు తీసుకెళ్లాయి. ఇటీవల తెలంగాణ స్థాయిలో జరిగిన సెలక్షన్‌లో మెదక్‌లోని సాయ్‌కి ఎంపికయ్యాడు.

జాతీయస్థాయిలో రాణిస్తున్న శివాని



ఎండపల్లి హైస్కూల్లో 7వ తరగతి చదువుతోంది. ఒక్కసారైనా జాతీయ క్రీడల్లో పతకం సాధించాలని లక్ష్యంతో జాతీయ క్రీడల్లో రాణిస్తోంది. ఇప్పటికే వడోదర, వైజాగ్‌లో జరిగిన 300 మీటర్స్ పరగు పందెంలో జాతీయ అథ్లెటిక్స్‌లో పాల్గొంది. 8 స్టేట్ మీట్లలో ఒక గోల్డ్ ఒక సిల్వర్ మెడల్ సాధించింది.

నడకలో ఇతడికి లేదు సాటి



నడక పోటీల్లో చీకటి నవీన్ కుమార్ పతకాల పంటను పండిస్తున్నాడు. ట్రాక్ పై రేస్‌వాకింగ్ మొదలయిందంటే ఎవరికీ ఛాన్స్ ఇవ్వకుండా గమ్యానికి దూసుకెళ్తాడు. ఇతని ప్రతిభను గుర్తించి గత ఏడాది ఖమ్మం జిల్లాని సాయ్ కి ఎంపిక చేశారు.జాతీయ క్రీడల్లో బంగారు పథకం సాధించాలని లక్ష్యంతో దూసుకెళ్తున్నాడు.

చిన్నబోయిన వైకల్యం..

- జాతీయ, అంతర్జాతీయక్రీడా పోటీల్లో ఫారూఖ్ అహ్మద్ సత్తా
- 60కి పైగా పతకాలు

కరీంనగర్‌స్పోర్ట్స్: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు.. శోధించి సాధించాలనే ధీమాతో ఉన్నప్పుడే విజయం మీ ముగింట వాలిపోతుందంటారు.. అంతేనా అనుకుంటే సంకల్పం ముందు వైకల్యం బలాదూర్ అని నిరూపించాడు కరీంనగర్‌కు చెందిన దివ్యాంగ క్రీడకారుడు ఫారూఖ్ అహ్మద్. 2002 నుంచి తన క్రీడా పయనంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాష్ట్రానికి, దేశానికి ప్రాతినిధ్యం వహించి 60 కిపైగా పతకాలు సాధించాడు ఈ ఆటోవాలా. కరీంనగర్ కార్ఖానగడ్డకు చెందిన ఫారూఖ్ అహ్మద్‌కు మూడేళ్ల వయసులోనే పోలియో సోకింది. అప్పటి నుంచి వీలుచైర్‌కే పరిమితమయ్యాడు. ఏదైనా సాధించాలనే తపన తన వయసు పెరిగిన కొద్దీ ఆశయం మరింత ధృడంగా చేసుకున్నాడు. చిన్నతనంలోనే గల్లీలో ఆటలు ఆడుతూ ఆటలపై ఆసక్తి పెంచుకున్నాడు. తొలుత బ్యాడ్మింటన్, ఫెన్సింగ్‌లో రాణించి ఆపై పారా ఒలింపిక్ లాంటి మెగా పోటీల్లో పాల్గొని తదుపరి వీల్‌చైర్ అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన అంతర్జాతీయ వీల్‌చైర్ క్రికెట్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించి ఫైనల్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీశాడు.



సాధించిన పతకాలు, కప్పులు

జాగ్రఫీ చానల్‌తో...

తొలుత పారా ఒలింపిక్‌లో బ్యాడ్మింటన్, ఫెన్సింగ్ క్రీడల్లో పాల్గొని ఎన్నో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించాడు. ఓరోజు ఇంట్లో నేషనల్ జాగ్రఫీ చానల్ చూస్తుండగా అందులో వీల్‌చైర్‌తో క్రికెట్ పోటీలు ఆడుతున్న దృశ్యాన్ని చూసిన ఫారూఖ్ తను కూడా క్రికెట్ ఆడాలనే ఆశయాన్ని పెట్టుకున్నాడు. స్నేహితుల సహాయంతో క్రికెట్ ప్రాక్టీస్ చేశాడు. నేడు విజయం సాధించాడు.

ప్రోత్సహించండి

2002 నుంచి నా క్రీడా ప్రస్థానం మొదలైంది. ప్రతీసారి పాల్గొన్న పోటీల్లో ఎన్నో ఆర్థిక పరమైన ఇబ్బందులు. ఇన్ని పతకాలు సాధించినా కనీసం ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం అందకపోవడం నిరుత్సాహ పరుస్తుంది. పక్కదేశాలు వికలాంగులు ఆటల్లో రాణిస్తే ఆర్థికంగా, ఉద్యోగ పరంగా ఆవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తే మరిన్ని పతకాలు తీసుకొస్తా.

–ఫారూఖ్ అహ్మద్

ఆటో నడుపుతూ... అప్పు చేస్తూ...

జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనాలంటేనే ఆర్థికభారం. వికలాంగుల క్రీడల్లో పాల్గొనాలంటే మరొకరిసాయం ఉండాల్సిందే. అలాంటిది దేశ క్రీడ పతకాన్ని రెపరెపలాడించాలనే ధ్యేయాన్ని పెట్టుకున్న ఫారూఖ్ అహ్మద్ 15 ఏళ్లుగా ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఒక్కో మెట్టు ఎక్కాడు. జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనప్పుడల్లా ఎంత సంబురపడ్డాడో అంతే భయపడేవాడు. పోటీల్లో పాల్గొనాలంటే ఆర్థికంగా ఉండాలి. ఖర్చుల కోసం ఆటో నడుపుతూ అప్పులు చేస్తూ పోటీల్లో పాల్గొని దేశానికి పతకాలు తెచ్చిపెట్టాడు. ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి ప్రోత్సాహకం అదించకపోవడం గమనార్హం.

రుద్రంగి నుంచి ఢిల్లీ వరకు..

- సామాన్య కుటుంబంలో పుట్టి జాతీయ క్రీడాకారుడిగా ఎదిగిన బాబు

రుద్రంగి(చందుర్తి): రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సింగారపు నర్సవ్వ-పోశయ్య దంపతుల రెండో సంతానంలో బాబు. వైకల్యంతోనే జన్మించాడు. పోలియో కారణంగా అతని కుడికాలు పూర్తిగా చచ్చుబడింది. తల్లిదండ్రులు కూలీపని చేస్తూ బాబును స్థానిక సర్కార్ బడిలోనే పదో తరగతి వరకు చదివించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో చదువుకు స్వస్తి చెప్పాడు. కానీ వాలీబాల్ తోపాటు బ్యాడ్మింటన్‌లో రాణించాలనే లక్ష్యాన్ని వదులుకోలేదు. తోటి క్రీడాకారులు ఆడే విధానాన్ని చూసే ఆటల్లో నైపుణ్యం పెంచుకున్నాడు. రాష్ట్రంలో జరిగే పోటల్లో పాల్గొని సత్తా చాటుతున్నాడు.

2013 ప్రారంభమై జాతీయ పోటీల ప్రస్థానం

- గల్లీ ఆటగాడు అనుకున్న బాబు ఢిల్లీ ఆటగానికి ముందు వరుసలో నిలిచాడు. 2013లో జాతీయస్థాయికి ఎదిగాడు. 2013, సెప్టెంబర్ 13, 14లో చెన్నయ్‌లో జరిగినా జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో కాంస్య పతకం సాధించా4డు.
- ఇదే సంవత్సరం అక్టోబర్ 21, 22లో బీహార్‌లోని



- క్రీడల్లో సత్తా చాటుతున్న జిల్లా వాసులు
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ
- నేడు 'జాతీయ క్రీడా దినోత్సవం'

సాక్షి
మంగళవారం । ఆగస్టు । 29 । 2017
8&9

క్రికెట్ అనగానే సచిన్, ధోనీ గుర్తుకొస్తారు. టెన్నీస్‌లో సోనియా మిర్జా, బాడ్మింటన్‌లో సైనా నెహ్వాల్, పీవీ.సింధు, చదరంగంలో విశ్వనాథ్ ఆనంద్ వీరంతా ఆటలతోనే గుర్తింపు పొందారు. ఆయా ఆటల్లో వారి ప్రావీణ్యం ప్రదర్శిస్తున్నారు. ఎందరో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారుల స్ఫూర్తితో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు జాతీయ అంతర్జాతీయ క్రీడావేదికలపై ప్రతిభ కనబరుస్తున్నారు. జిల్లా కీర్తిని చాటుతున్నారు. పేదరికాన్ని, వైకల్యాన్ని జయించి క్రీడా విజేతలుగా నిలిచారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కొంతమంది విజయగాథ..

కబడ్డీ కేరాఫ్ నూకలమర్రి

- 33 ఏండ్లుగా జిల్లా స్థాయి పోటీల నిర్వహణ
- జాతీయస్థాయిలో గుర్తింపు



కబడ్డీ ప్రాక్టీస్‌లో నూకలమర్రి యువత

వేములవాడ/వేములవాడఅర్బన్: కబడ్డీ అంటేనే నూకలమర్రి అని జిల్లావాసులు చెప్పుకుంటుంటారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కబడ్డీ ఆటే వారికి ఆటవిడుపు... ఆనందం... అహ్లాదం. ఆటే వారి ధ్యాస, మైదానమే వారికి మరోలోకం. పట్టుదలే వారి ఊపిరి, ఆత్మస్థైర్యమే వారి ఆయుధం. అందుకే వారంతా జాతీయస్థాయిలో రాణించి ఘన విజయాలు సాధించుకుంటూ అందరి మన్ననలు పొందారు. గిరిగీసి బరిలోకి దిగారంటే విజయం సొంతం కావాల్సిందే. అవతలి జట్టు ఎంత పటిష్టమైన స్థితిలో ఉన్నా... నూకలమర్రి కబడ్డీ ప్లేయర్లు తొడగొట్టి సవాల్ చేస్తూ వారి ఓడించేందుకు కంకణం కట్టుకుంటారు. మారుమూల ప్రాంతం నుంచి 20 మందికి పైగా జాతీయస్థాయి పోటీల్లో ఆడిన ఘనత వీరే దక్కించుకున్నారు.

కబడ్డీ ప్లేయర్లకు పుట్టినిల్లు

నూకలమర్రి అంటే ఒకనాటి కల్లోల పల్లె. 1980 దశకంలో చైతన్య బీజాలు పడ్డాయి. ఈ ప్రాంతంలో పని చేసిన విప్లవ పార్టీలు తమ కార్యకలాపాలను విస్తరించే దిశలో యువజన సంఘాలను ప్రోత్సహించాయి. ఈ క్రమంలోనే అప్పటి యువతరం అంతా యువజన సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. 1982లో చైతన్య యూత్‌క్లబ్ వెలిసింది. వీరి ప్రస్తానం స్పోర్ట్స్ క్లబ్‌లుగా పరిణతిచెందాయి. చదువులు కొనసాగిస్తూనే.. ఖాళీ సమయాల్లో కూలీ పనులు చేసుకుంటూ పైసాపైసా కూడబెట్టుకుని యువజన సంఘాలను బలోపేతం చేసుకున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామీణ క్రీడలు అంతరించి పోతున్న క్రమంలో కబడ్డీ జట్టు కట్టారు. క్రమక్రమంగా ఎదిగి ఈ గ్రామంలో ఇప్పటికే రెండు వందలకు పైగా క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కబడీ ఆడారు. ఇలా వీరి ప్రస్తానం మండల స్థాయి నుంచి మొదలుకుని జాతీయ స్థాయి వరకు కొనసాగుతూనే ఉంది. 1984 నుంచి ఏటా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఒకే కుటంబంలోంచి ....

నూకలమర్రి గ్రామంలోని అనేక కుటుంబాల్లో ముగ్గరు, నల్గురు కబడ్డీ క్రీడాకారులుగా ఎదుగుతూ వచ్చారు. గ్రామానికి చెందిన రోమాల అంజయ్య, అతని కుమారుడు అంజనీకుమార్, కూతురు రోమాల మానసలు ఆడారు. గుగులోతు తిరుపతి, గుగులోతు సునీత అక్కా తమ్ముడు కబడ్డీ ఆడుతున్నారు. బొడ్డ రాములు, బొడ్డ నారాయణ సోదరులు జిల్లా స్థాయిలో రాణించారు. సీహెచ్.నర్సింగారావు, సంపత్‌రావు సోదరులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. గోలి మోహన్, తిరుపతి, సుమన్ ముగ్గురు సోదరులు కబడ్డీ మేటి ఆడగాల్లుగా నిలుస్తున్నారు. సామల్ల రజిత ఆమె సోదురుడు రజనీకుమార్‌లు కబడ్డీ రాణిస్తున్నారు. దొంతుల అంజనీకుమార్ ఆయన కుమారుడు దొంతుల అచ్యుత్, ఆయన సోదరుడు దొంతుల రాజులు కబడ్డీ ఆటలో కొనసాగుతున్నారు. గుగులోతు తిరుపతి, గుగులోతు గణేశ్ సోదరులు. కొమ్ము దేవయ్య, కొమ్ము రణధీర్ సోదరులు. గంగుల అనూష సోదరుడు మహేశ్ కబడ్డీ క్రీడాకారులే.

ఆరు నెలల్లో జాతీయస్థాయికి

- స్కేటింగ్‌లో సత్తా చాటుతున్న హన్న ఎవ్లీస్



స్కేటింగ్ ప్రాక్టిస్ చేస్తున్న హన్న ఎవ్లీన్ మోతుపల్లి

కరీంనగర్ స్పోర్ట్స్: స్కేటింగ్ అనగానే అందిరికీ ఇదో క్రీడ అని మాత్రమే తెలుసు. టీవీల్లో చూసిన వారు సైతం కొంత మంది ఉన్నప్పటికీ స్వయంగా చూసినవారు చాలా తక్కువ. కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలోని రోలార్ స్కేటింగ్ రింక్‌పై ఇటీవల పలువురు క్రీడాకారులు ప్రాక్టీస్ చేస్తు సందడి చేస్తున్నారు. అందరిలా స్కేటింగ్ ప్రాక్టీస్ చూసిన హన్న ఎవ్లిన్ మోతుపల్లి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శిక్షణ తీసుకుని ఆరు నెలల్లోనే జాతీయస్థాయికి ఎదిగింది.

హన్న ఎవ్లీన్ మోతుపల్లి నగరంలోని సెయింట్‌పాల్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు లీనా ప్రియదర్శిని, రాజ్ కుమార్ ప్రోత్సహించడంతో పాటు కోచ్ మెలకువలతో కేవలం 6 నెలల వ్యవధిలోనే ఐస్ స్కేటింగ్‌లో జాతీయస్థాయికి ఎంపికైంది. ఢిల్లీలోని గుర్గావ్‌లో ఈనెల 12 నుంచి 15 వరకు జరుగిన జాతీయ ఐస్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి జిల్లా పేరును నిలిపింది.

అన్నిటా..

హన్న ఎవ్లీన్ మోతుపల్లిస్కేటింగ్ లోనే కాదు అటు చదువులోను, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్విజ్, వ్యాసరచన, తదితర వాటిలో సైతం రాణిస్తూ అన్ని రంగాలకు స్కూల్‌లో రోల్ మోడల్‌గా నిలుస్తుంది. స్కేటింగ్‌కు రాక ముందు స్విమ్మింగ్ చేరిన హన్న ఈత పోటీల్లోనూ పాల్గొంది.



కప్ప సాధించన జాతీయ జట్టులో బాబు

బుద్ధగయాలో జరిగిన ఇంటర్నేషనల్ వాలీబాల్ టోర్నమెంటులో రజత పతకం గెలిచాడు.
2014లో జరిగిన జాతీయ వాలీబాల్ టోర్నమెంటులో బంగారు పతకం సాధించాడు.
2015 డిసెంబర్‌లో కోయంబత్తూరు జాతీయస్థాయి సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో తెలంగాణ జట్టుకు సారథిగా వ్యవహరించాడు.
2016, జనవరిలో శ్రీలంక రాజధాని కొంలబోలో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో జాతీయ క్రీడాకారుడిగా ఆడాడు. ఇప్పటి వరకు పలు టోర్నమెంటుల్లో పాల్గొని అనేక పథకాలు సాధించాడు.

త్సాహం కరువైనా..

దండ్రుల రొక్కాడితేగానీ డొక్క నిండదని తెలుసు. కుటుంబ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువైనా అనుకున్న లక్ష్యానికి పేదరికం అడ్డుకాకూడదని అనుకున్నాడు. తాను కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచి తన సొంత ఖర్చులకు కొంత సంపాదించుకోవాలన్న తపన కలిగింది. ఏ పని చేయడం సాధ్యం కాదని తెలిసినా కూడా ఆటలు ఆడేందుకు వెళ్లేందుకు కావాల్సిన జేబు ఖర్చులకు గ్రామాల్లో బిల్డింగ్‌లకు పెయింట్ వేసే పనిని చేపట్టాడు. వచ్చిన డబ్బుల పోగు చేసుకుని ప్రయాణ వ్యయాలకు ఖర్చు చేసుకుంటున్నాడు. తెలంగాణ ప్రభుత్వం సాయం అందించాలని కోరుతున్నాడు.

పారా ఒలింపిక్ అధ్యక్షుడిగా ...

తెలంగాణ వాలీబాల్ పారా ఒలింపిక్ అసోషియేషన్‌లో జాయింట్ సెక్రటరీతోపాటు కెప్టెన్‌గా సింగారపు బాబు బాధ్యతలు వహిస్తున్నాడు. అంతేకాకుండా తెలంగాణ పారా ఒలింపిక్ అసోషియేషన్ జాయింట్ సెక్రటరీగా పదవిలో ఉన్నాడు. పదవులు ఉన్నా , ప్రాతినిధ్యం వహిస్తున్నా ప్రోత్సాహం లేకపోతే అన్నీ వట్టివే అని బాబు తెలిపాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందించి క్రీడాకారులకు బాసటగా నిలువాలని కోరుతున్నాడు.

మన భాషకు పట్టం కడదాం

నేడు తెలుగు భాషా దినోత్సవం

కరీంనగర్‌కల్చరల్‌: భాషా శాస్త్రవేత గిడుగు వెంకటరామమూర్తి కృషితో తెలుగుకు కొత్త వెలుగులు వచ్చాయి. తెలుగు రాష్ట్రాల పాలకుల నిర్వాకం, నిబద్ధత లేని కారణంగా భాష రోజురోజుకు ప్రాధాన్యం కోల్పోతూ నిరాదరణకు గురవుతోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పరభాషా వ్యామోహం పెంచుకుంటున్నారు. తెలుగులో రాయడం ఆత్మన్యూనతగా, ఆంగ్ల మాధ్యమంలో చదవడం గొప్పగా మారాయి. ఫలితంగా సొంత గడ్డపైనే తెలుగు పరాయిదయిపోయింది. రాష్ట్ర ఏర్పాటుకు ఊతం ఇచ్చిన తెలంగాణ భాష ప్రత్యేకమైంది. ఆ భాషకున్న శక్తితోనే కవులు, రచయితలు అందించిన సాహిత్యం, పాటలతో ఉద్యమానికి చైతన్యం వచ్చింది. తెలంగాణ భాష పదజాలం పోరుషం, రోషాన్ని నింపి రాష్ట్ర సాధన వరకు వెన్నుదన్నుగా నిలిచింది. రాష్ట్రం ఏర్పడిన తరువాత మన భాషకు పట్టం కట్టాల్సిందిపోయి.. ప్రభుత్వం తెలుగు మాధ్యమ పాఠశాలల్లో నిర్బంధంగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి మోడల్‌ స్కూళ్లను తెరిచింది. ఈ భాషలో బోధించడం వల్లే పిల్లల మనోవికాసం పెరుగుతుంది.

తెలుగు అమలు ఎక్కడా..?

తెలుగులో మాట్లాడడంతోపాటు ప్రజల భాషల్లో పాలనా వ్యవహారాలు సాగించాలని అధికార భాషగా తెలుగును అమలు చేయాలన్న కాంక్ష ఆచరణలో అంతంతమాత్రంగానే ఉంది. ప్రభుత్వ సంబంధ శాఖలన్నింటిలోనూ తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలనే నిబంధన పాక్షికంగానే అమలవుతోంది. ప్రజల భాషను బతికించాలనే ఆశయంతో ఏర్పడ్డ అధికార భాషాసంఘం కార్యాచరణ నామమాత్రంగా ఉంది.

పది సూత్రాలు

2005లో భాషాసంఘం పునర్వ్యవస్థీకరింపబడ్డ తర్వాత అప్పటి ప్రభుత్వం పది సూత్రాలను అధికారులకు అందజేసింది.

- తెలుగును అభిమానించేలా కొన్ని నినాదాలను రూపొందించి కార్యాలయాల ప్రహరీలకు అతికించాలి.
- ప్రభుత్వ కార్యాలయాల కంప్యూటర్లలో తెలుగు, పారిభాషిక పదకోశం, న్యాయ పరిపాలనా పదకోశం ఉంచాలి.
- తెలుగులో వచ్చిన అర్జీలకే ప్రాధాన్యమివ్వాలి.
- జిల్లాస్థాయిలో 20 మంది అనధికార సభ్యులతో భాషాసంఘం ఏర్పాటు చేసి తెలుగును అమలు చేసిన అధికారులకు ప్రోత్సాహకాలివ్వాలి.
- వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్‌ కార్యాలయాలు, విద్యాలయాల పేర్లన్నీ తెలుగులోనే ఉండేలా చూడాలి.
- తెలుగు మాధ్యమ పాఠశాలల్ని ప్రోత్సహిస్తూ ఒక సబ్జెక్టుగా తెలుగును తప్పనిసరిగా చేయాలి.
- జిల్లా కోర్టులో వాదోపవాదాలు, కేసులు, తీర్పులు తెలుగులో జరిగేందుకు సహకరిస్తూ ఈ భాషలో కేసులను స్వీకరించే ఉత్తర్వును (485/1974) అమలుపరచడం.
- పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్‌లు, చార్జిషీట్లు తెలుగులో ఉండేట్లు సంబంధిత అధికారులను ప్రోత్సహించడం.
- అధికార భాషాసంఘం ఆయా జిల్లాల్లో నిర్వహించే తెలుగు వికాసం తదితర కార్యక్రమాలకు సహకరించడం.
- అధికార భాషగా తెలుగును ఇంటి నుంచే ప్రారంభించడం. అమ్మానాన్నలే ముద్దు.. మమ్మీడాడీలు వద్దు అనే సంస్కృతిని ప్రోత్సహించడం. పరభాషను అభ్యసిస్తూనే స్వభాషను వదలకుండా వ్యవహారాలు కొనసాగించడం.

వీటిని అమలు చేయకుంటే రానున్న కాలంలో దేశ భాషలందు తెలుగు 'లెస్‌' అవుతుంది.

తెలుగును పరిరక్షించాలి



ఉన్నత తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేట్‌ పాఠశాలల్లో బోధన కొనసాగిస్తూ తెలుగు భాషను పరిరక్షించాలి. ప్రాథమిక చదువులు ఈ భాషలో కొనసాగితేనే జ్ఞానార్జన, ఆలోచనశక్తి, ప్రశ్నించేతత్వాన్ని విద్యార్థుల్లో పెంపొందించొచ్చు.

– దాస్యం సేనాధిపతి, కవి, సాహితీ విమర్శకుడు

ఆత్మగౌరవ పరిరక్షణ అత్యవసరం



ప్రపంచీకరణ ప్రభావంతో మన భాషాసంస్కృతులను పరిరక్షించుకునే ఆత్మరక్షణలో పడ్డాం. ఇది ఆత్మగౌరవ సమస్య. ఆంగ్ల భాష వ్యామోహంలో నుంచి మన భాష వైపు మళ్లాల్సిన అవసరం ఉంది.

– కేఎస్‌ అనంతచార్య, సమైక్య సాహితీ ప్రధాన కార్యదర్శి

విస్మరిస్తే పతనమే



జాతి ఉన్నతికి దోహదపడేది ఏదయినా దూరమయ్యాక గానీ దాని విలువను గుర్తించలేకపోతున్నారు. అన్య భాషలు ఏవైనా తెలుగు భాష ముందు దిగదుడుపేనని పొరుగు రాష్ట్రానికి చెందిన కవులే అంగీకరించారు. భాష ప్రాధాన్యం విస్మరిస్తే పతనావస్థ తప్పదు.

– కొత్త అనిల్‌కుమార్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి,

రెంటికీ చెడ్డ రేవడిలా..



తెలుగు భాషలో మాట్లాడితే తక్కువవస్తాయి వ్యక్తులుగా భావించే దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయి. పరాయి భాష మోజులో మన భాషను విస్మరిస్తూ రేపటి తరం రెంటికి చెడ్డ రేవడిలా తయారవుతుంది.

– గుర్రాల మాధవ్‌, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ రచయితల సంఘం

తెలుగు భాష చరిత్ర

కరీంనగర్‌కల్చరల్‌: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధికార భాష తెలుగు. దేశవ్యాప్తంగా తెలుగు మాతృభాషగా మాట్లాడే వారి సంఖ్య(2001 జనాభా లెక్కల ప్రకారం) 8.7కోట్ల జనాభాతో ప్రాంతీయ భాషల్లో మొదటి స్థానంలో ఉంది. ప్రపంచంలోని ప్రజలు అత్యధికంగా మాట్లాడే భాషలలో 13వ స్థానంలో ఉంది. మన దేశంలో హిందీ, బెంగాలీ భాషల తరువాత 3వ స్థానంలో తెలుగు భాష ఉంది. అతి ప్రాచీన దేశ భాషల్లో సంస్కృతం, తమిళంతోపాటు దాదాపు 3వేల సంవత్సరాల ప్రాచీనత గల తెలుగు భాషను 2008 అక్టోబర్‌ 31న కేంద్ర ప్రభుత్వం చేర్చింది.

- వెనీసుకు చెందిన వర్తకుడు నికోలా డా కాంటి భారతదేశం మీదుగా ప్రయాణిస్తూ తెలుగు భాషలోని పదాలు ఇంటాలియన్‌ భాషలో విధంగా అచ్చు అంతమున కలిగి ఉండడం గమనించి తెలుగు భాషను ''ఇటాలియన్‌ ఆఫ్‌ ది ఈస్ట్‌''గా పేర్కొన్నాడు.
- 1975లో మొట్టమొదటిసారిగా నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తపాలా శాఖ పోస్టల్‌ స్టాంప్‌ విడుదల చేసింది. దీనిపై ''దేశ భాషలందు తెలుగు లెస్స'', ''ఎందరో మహానుభావులు అందరికి వందనములు'', ''పంచదార కన్న.. పనస తొనల కన్న.. కమ్మని తేనె కన్న తెలుగు మిన్న'' అని ముద్రించింది.

ప్రపంచ తెలుగు మహాసభలు

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఒక వేదికపై సమావేశపరిచి తెలుగు భాషా సంస్కృతులు, చరిత్ర, కళల ప్రాచీనత, విశిష్టతను తెలుసుకొని స్నేహ సంబంధాలను వృద్ధి చేసుకుని భారతదేశం విదేశాల మధ్య సన్నిహిత సంబంధాలను పటిష్టం చేసుకోవాలనే లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టింది.
- మొట్టమొదటిసారిగా 1975 ఏప్రిల్‌ 12 నుంచి 18 వరకు ప్రపంచ మహాసభలను హైదరాబాద్‌లోని లాల్‌ బహదూర్‌ స్టేడియంలో వేదికకు కాకతీయ నగరం పేరు పెట్టి భారీఎత్తున నిర్వహించింది.
- రెండో మహాసభలను 1981 ఏప్రిల్‌ 14 నుంచి 18 వరకు మలేషియా దేశ రాజధాని కౌలాలంపూర్‌లో ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వం అంతర్జాతీయ తెలుగు సంస్థ, మలేషియా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించింది.
- మూడో మహాసభలను 1990 డిసెంబర్‌ 10 నుంచి 13 వరకు మారిషస్‌లోని మోకా ప్రాంతంలో ఉన్న మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్‌లో ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించింది.
- నాల్గో మహాసభలను 2012 డిసెంబర్‌ 27, 28, 29ల్లో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో శ్రీవేంకటేశ్వర ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వం నిర్వహించింది.
- రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017 మే 2న తెలంగాణ సాహితీ అకాడమీ ఏర్పాటు చేసింది. ఈ అకాడమీ ద్వారా జూన్‌ 2 నుంచి 10 వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. సభల నిర్వహణ ఏర్పాట్లుకు సమయం సరిపోదని సాహితీవేత్తలు, అధికారులు తెలపడంతో.. అక్టోబర్‌లో నిర్వహించాలని నిర్ణయించింది.

సదా స్మరణీయుడు.. గిడుగు రాంమూర్తి

కరీంనగర్‌కల్చరల్‌: తెలుగు భాషా వికాసానికి గిడుగు రాంమూర్తి అందించిన సేవలు సదా స్మరణీయం. తెలుగు భాషలో గ్రాంధిక వాదానికి స్వస్తి చెప్పి వ్యవహారికవాదానికి శ్రీకారం చుట్టిన భాషోద్యమకారుడు గిడుగు రామమూర్తి జయంతినే తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1863 ఆగస్టు 29న జన్మించారు. చరిత్ర విభాగమందు అధ్యాపకులుగా పని చేశారు. గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో గల పాఠశాలల్లో సేవలనందించారు. సంప్రదాయ విద్య కంటే ఆధునిక విద్యలో విశాల దృష్టి అవసరమని నొక్కి చెప్పారు. రాంమూర్తి జీవన ప్రస్థానంలో ముఖ లింగ క్షేత్ర ప్రాశస్త్య ఆవిష్కారం ఓ మైలురాయి. వాడుక భాషనే రాయాలని పట్టుబట్టారు. 1913లో వ్యవహారిక భాషలోనే విద్యాబోధన జరగాలని ఆనాటి మద్రాస్‌ గవర్నర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. 1913లో మద్రాస్‌ ప్రభుత్వం ఆయనకు రావు బహద్దూర్‌ బిరుదునిచ్చి గౌరవించింది. తెలుగు భాషలోని సొబగులను సామాన్య ప్రజలకందించడంలో ఆయన ప్రయత్నం ప్రశంసనీయం. తెలుగు పత్రికలను స్థాపించడంతోపాటు వ్యవహారిక భాషోద్యమానికి పాటుబడ్డారు. తెలుగు భాష సంస్కరణల కోసం సభలు నిర్వహించారు. 1919లోనే మొట్టమొదటి తెలుగు వ్యవహారిక భాషా పత్రికను స్థాపించారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు వంటి సాహితీవేత్తలతో కలిసి 1919లో ఆంధ్రాభాష ప్రవర్తక సమాజాన్ని స్థాపించారు. 1940 జనవరి 22న మరణించారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

మంత్రి హరీశ్‌రావు



పెగడపల్లిలో మాట్లాడుతున్న మంత్రి

పెగడపల్లి(ధర్మపురి): అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని భారీ నీటిపారుదల, మార్కెటింగ్‌ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. సాగు, తాగునీరు, విద్య, వైద్య వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందన్నారు. పెగడపల్లి మండలకేంద్రంలో రూ.1.50కోట్లతో నిర్మించిన మార్కెట్‌ గోదాం, రూ.50లక్షలతో నిర్మించిన సహకార బ్యాంకు భవనం ప్రభుత్వ చీఫ్‌విప్‌ ఈశ్వర్‌, పెద్దపల్లి ఎంపీ సుమన్‌తో కలిసి ప్రారంభించారు. మార్కెట్‌ కార్యాలయ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సహకార బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీడు భూములను సస్యశ్యామలం చేసే ఒదుకు రూ.వెయ్యి కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఈ ప్రాజెక్టు 10 నెలల్లో పూర్తి చేసి వచ్చే జూన్‌ లేదా జూలైలో నీళ్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. విత్తనాలు, ఎరువులు, కరెంటు కోసం గతంలో రైతులు అవస్థలు పడేవారని, ప్రస్తుతం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయిందన్నారు. ప్రాజెక్టులు అడ్డుకునేందుకు కాంగ్రెస్‌ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఎంపీ సుమన్‌ మండిపడ్డారు.

వరాల జల్లు

పెగడపల్లిపై మంత్రి వరాల జల్లు కురిపించారు. లింగాపూర్‌ పెద్ద చెరువు నింపేందుకు ఎస్సారెస్పీ కాలువ నుంచి పైపులైన్‌ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్‌లో రైతుల విశ్రాంతి గది, ఇతర అభివృద్ధి పనులకు రూ.కోటి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. జెడ్పీ చైర్మన్‌ ఉమ, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ లక్ష్మణ్‌రావు, టెస్కాబ్‌ చైర్మన్‌ రవీందర్‌రావు, ఐడీసీ చైర్మన్‌ శంకర్‌రెడ్డి, కేడీసీసీ సీఈవో సత్యనారాయణరావు, నాబార్డు డీడీఎం రవిబాబు, కేడీసీసీ వైస్‌ చైర్మన్‌ మోహన్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్లు చంద్రశేఖర్‌రావు, రవీందర్‌రెడ్డి, ఎంపీపీ సత్తయ్య, జెడ్పీటీసీ వసంత, రమణారావు, రాజేశ్వర్‌రావు, గంగారాం, కరుణాకర్‌రావు, రాజు, లక్ష్మీనారాయణ, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్యైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే.. కారులో 100కి.మీ వేగంతో వెళితే 6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి


కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

moth
palm
nail
raft
bridge
tongue
booties
feather

y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





మన జగిత్యాల

సాక్షి జగిత్యాల

మంగళవారం । ఆగస్టు । 29 । 2017

వెండితెర



జబ్‌హరీ..మెట్‌సెజల్: దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

లై : శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల–221263) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి: శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

అడుగడుగునా భక్తిపారవశ్యం



జగిత్యాలరూరల్: చల్‌గల్ వినాయకునికి సంజయ్ పూజలు



మేడిపల్లి: కొండాపూర్‌ల్ యంగ్‌స్టార్ యూత్ గణపతి

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలం చల్‌గల్ గ్రామంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో టీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు ఏల్ల రాజన్న, మోహన్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, ముత్యంరెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలం మోరపల్లి గ్రామంలోని రెడ్డి సంక్షేమ సంఘం వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మేడిపెల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద సోమవారం భక్తులు పూజలు చేశారు. భీమారంలో యువకులు క్రేజీ బాయ్స్ యూత్ వినాయకుడి వద్ద పూజలు చేశారు. కొండాపూర్‌లో యంగ్ స్టార్ యూత్ ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి విగ్రహం ఆకట్టుకుంటోంది. మండలంలోని కొండాపూర్‌లో యంగ్‌స్టార్ యూత్ వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి గ్రామంలోని నెహ్రూ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు స్వామి, రాజు, ప్రవీణ్, మధు, రాంకీ, నవీన్, సంతోష్, హరిష్, శేఖర్ పాల్గొన్నారు. పెంబట్ల ఎస్సీ కాలనీలో అన్నదాన కార్యక్రమం జరిగింది ఎంపీటీసీ కొలపాక లక్ష్మీరాజం, మల్లయ్య, రాజు, రాజలింగం, లింగయ్య పాల్గొన్నారు.



సారంగాపూర్: ట్రాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్ వినాయకుడు



మేడిపల్లి: భీమారంలో క్రేజీబాయ్స్ యూత్ గణపతి

జిల్లాస్థాయి పోటీలకు చైతన్య విద్యార్థులు



విద్యార్థులతో కరస్పాండెంట్

జగిత్యాల: జిల్లాలోని ప్రముఖ విద్యా సంస్థ చైతన్య హైస్కూల్ విద్యార్థులు బాస్కెట్ బాల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో అండర్–14 విభాగంలో మహీన్‌బేగమ్, శశాంక్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమ అభినందించారు.

Zone Guide

సమావేశాలు

మేడిపెల్లి: మండలంలోని కొండాపూర్‌లో జ్యోతి, మన్నెగూడెంలో గంగాదేవి, గణపతి, లింగంపేటలో కనకదుర్గ గ్రామైఖ్య సంఘాల సమావేశాలు మంగళవారం ఉంటాయని ఆయా గ్రామాల వీవోఏలు తెలిపారు.

నోటీస్ బోర్డు

మేడిపెల్లి: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు 2017–18 సంవత్సరానికిగాను దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కోఆర్డినేటర్ గంగారెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 3లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు 9440059033 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

వీవోఏల సంఘం అధ్యక్షురాలిగా లావణ్య

రాయికల్: మండలం వీవోఏల సంఘం అధ్యక్షురాలుగా బోగ లావణ్య ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షురాలుగా ద్యావ పల్లవి, ప్రధాన కార్యదర్శిగా దూలూరి నారాయణ, సహాయ కార్యదర్శిగా మాలోతు ప్రసాద్, కోశాధికారిగా పొట్టవర్తిని సుమలత, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.మహేశ్ ఎన్నికయ్యారు.

నూతన నియామకం

జగిత్యాల: జాగృతి విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్‌గా బీరం రాజేశ్‌ను నియమిస్తూ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అమర్‌దీప్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎంపీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు నియమించారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలలో హరితహారం



మొక్కలు నాటుతున్న ఎంఈవో గౌతం కృష్ణారావు

మేడిపెల్లి: మండలంలోని మన్నెగూడెంలో సోమవారం శ్రీసరస్వతీ విద్యామందిర్‌లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పాటు రోడ్డుకు ఇరువైపుల ఎంఈవో గౌతం కృష్ణారావు మొక్కలు నాటారు. సర్పంచ్ గౌరి భూమయ్య, ఎంపీటీసీ కళ్యెం భూమేశ్వరి, సీఆర్‌పీ మహేష్, కరస్పాండెంట్లు తోగిటి జగదీశ్వర్, దాసరి పరందాంతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తి పెంచుకోవాలి



మాట్లాడుతున్న స్కౌట్‌మాస్టర్

జగిత్యాల: ప్రతి విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలని స్కౌట్ మాస్టర్ బి.హరిచరణ్‌రావు అన్నారు. కేజీఆర్ పబ్లిక్ స్కూల్‌లో సోపాన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కౌట్ విద్యార్థులు ప్రతి క్షణాన్ని వృథా చేయకుండా క్యాంప్‌లో నేర్చుకోవడానికి కేటాయించారని అన్నారు. అనంతరం కేజీఆర్ పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు నాగరాజు, రవీంద్ర, నర్సయ్య, సదయ్య, వెంకటేశ్వర్లు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పీడీఈఏ నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గం

జగిత్యాల: తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ జగిత్యాల సర్కిల్ పరిధిలోని జగిత్యాల, మెట్‌పల్లి డివిజన్ల ఎన్నికలు సోమవారం జరిగాయి. ప్రధానకార్యదర్శిగా మనోహర్, సలహాదారులుగా జవహర్‌లాల్‌నాయక్, అదనపు కార్యదర్శిగా వరుణ్‌కుమార్, కోశాధికారి ఎ.శ్రీనివాస్, ఆఫీసు కార్యదర్శిగా రంజిత్, జగిత్యాల డివిజన్ ప్రధానకార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా ఎండి.రహీం, మెట్‌పల్లి ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్, కోశాధికారిగా శ్రీధర్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సుబ్రమణ్యేశ్వర్‌రావు, ప్రకాశ్, మధుసూదన్, జగిత్యాల, మెట్‌పల్లి ఏడీఈలు అనిల్‌కుమార్, శ్రీనివాస్, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



డాక్టర్ జయపాల్‌రెడ్డి

అంశం : టీకాలు

డెప్యూటీ డీఎంహెచ్‌వో

సారంగాపూర్:

ప్రశ్న: మిజిల్స్, రూబెల్లా టీకాలు వేసే కార్యక్రమం ఎంతవరకు పూర్తి కావచ్చింది?

జవాబు: ప్రస్తుతం 60శాతం పూర్తయ్యింది. జిల్లాలో 2.50 లక్షల మంది పిల్లలకు వేస్తున్నాం. ఇప్పటికీ 1.35 లక్షల మందికి టీకాలు వేయడం పూర్తయ్యింది.

ప్రశ్న: జిల్లాలో ఎంతమంది ఈ కార్యక్రమంలో పనిచేస్తున్నారు.

జవాబు: జిల్లాలో 250 మంది ఏఎన్‌ఎంలు, 750 మంది ఆశ కార్యకర్తలు, వందమంది హెల్త్‌సూపర్‌వైజర్లు, ఒక్కో పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు, వెయ్యి మంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు.

ప్రశ్న: ఎన్నిచోట్ల కార్యక్రమం నిర్వహణ కొనసాగుతోంది?

జవాబు: 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మెట్‌పల్లి ఏరియా ఆస్పత్రి, జిల్లా అస్పత్రి పరిధిలో 45మంది నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో కొనసాగుతోంది.

ప్రశ్న: ఎన్ని రోజుల్లో పూర్తిగా టీకాలను వేయడం పూర్తి చేస్తారు.

జవాబు: ఇది ఐదు వారాల కార్యక్రమం. ప్రస్తుతం రెండో వారం కొనసాగుతోంది. విద్యార్థులకు టీకాలు వేయడం 60 శాతం పూర్తి కావచ్చింది. చివరి రెండు వారాల్లో ఇళ్లకు మొబైల్ టీంలు వెళ్లి టీకాలను వేయడం జరుగుతుంది.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాత ప్రతులు

9. ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
1) క్రిప్టాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్

13. వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటెన్

17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యూలోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యూలోజ్ అసిటేట్

18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

REAL NUMBERS

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these



BANK
POs, Clerks
Special
Reasoning

3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c

గుడుంబాకు టాటా..!



ప్రభుత్వ సాయంతో కొనుగోలు చేసిన ఆటోతో లబ్ధిదారుడు

- ప్రత్యామ్నాయ మార్గం చూపిన ప్రభుత్వం
- జిల్లావ్యాప్తంగా 159 కుటుంబాల గుర్తింపు
- ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల సాయం

జగిత్యాలక్రైం: పచ్చని పల్లెల్లో నాటుసారా తయారీ విక్రయాలతో పలు కుటుంబాలు విచ్ఛిన్నమవడంతోపాటు వినియోగదారులు అనారోగ్యం బారిన పడుతూ మృతి చెందుతుండడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా అవస్థలు పడుతున్నాయి. ఇది గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని గుడుంబారహిత రాష్ట్రంగా మార్చేందుకు గుడుంబా తయారీ విక్రయదారులను ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గుర్తించి వారికి స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసేలా ఆర్థిక సాయం చేసి గుడుంబా మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు నడుం బిగించింది. జిల్లాలో ప్రభుత్వం గుడుంబా తయారీని సామాజిక ఆర్థిక సమస్యగా పరిగణించి తయారీ విక్రయ అలవాటుగా మారిన వారికి ఆర్థికసాయం అందించడంతో వారిని గుడుంబా తయారీ నుంచి విముక్తి కలిగించేలా ప్రణాళిక రూపొందించారు. జిల్లాలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 159 కుటుంబాలను గుడుంబా తయారీ విక్రయదారులను గుర్తించారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తయారీ విక్రయాలకు కారణమైనవారిని గుర్తించి.. వారిపై ఉన్న కేసుల ఆధారంగా వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ శాఖ పునరావాస పథకాన్ని అమలులోకి తెచ్చింది. ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాటు చేసుకునేందుకు ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల ఆర్థికసాయంతో వారు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు వీలు కల్పించారు. గుడుంబా తయారీదారుల్లో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించి ఇప్పటివరకు స్వయం ఉపాధి పథకంలో అర్హులుగా లేనివారిని అబ్కారీ, రెవెన్యూ, ఎంపీడీవోలతో కమిటీ ఏర్పాటు చేసి గుర్తించారు.



ప్రభుత్వ ఆర్థికసాయంతో కొనుగోలు చేసిన గేదెలు

రూ.3.18కోట్లతో స్వయం ఉపాధి యూనిట్లు

పునరావాస పథకంలో జిల్లాలో 159 కుటుంబాలను గుర్తించి వారికి స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకునేందుకు రూ.3.18కోట్లు అందజేశారు. వీరు ప్రభుత్వం ఇచ్చిన ఆర్థికసాయంతో గేదెలు, గొర్రెలు, కిరాణంషాపు, ఆటోలు, పిండి గిర్నీ, మేకల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేసుకున్నారు. అబ్కారీ శాఖ గుర్తించిన గుడుంబా తయారీ విక్రయదారులకు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు అందజేశారు. దీంతో వారు గుడుంబా తయారీ విక్రయాన్ని మానుకొని ప్రభుత్వం ఇచ్చిన ఆర్థికసాయంతో స్వయం ఉపాధి పొందుతున్నారు.

మేకలతో జీవనోపాధి



గతంలో గుడుంబా తయారీతో కుటుంబాన్ని పోషించుకునేవాళ్లం. ప్రభుత్వం అందించిన ఆర్థికసాయంతో 31 మేకలు కొనుగోలు చేశా. వాటితో జీవనోపాధి పొందుతున్నా.

– గుర్రం లక్ష్మి, రాజారం, మల్యాల

కేసుల నుంచి విముక్తి



గుడుంబా తయారీతో కేసులు నమోదు చేయడంతో చాలా ఇబ్బందులు పడ్డాం. ప్రభుత్వం గుడుంబా మానుకుంటే స్వయం ఉపాధి కల్పిస్తామని చెప్పడంతో గుడుంబాను పూర్తిగా మానుకున్నాం. మాపై ఉన్న కేసులు ఎత్తేయడంతోపాటు రూ.2లక్షల ఆర్థికసాయం చేయడంతో గొర్రెల యూనిట్ నెలకొల్పుకున్నాం.

– ఇస్లావత్ రాజేశం, రాజారాంపల్లి, వెల్గటూర్

స్వయం ఉపాధి



ప్రభుత్వం పునరావాస ఆర్థికసాయం పేరుతో గుడుంబా తయారీ విక్రయదారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ద్వారా గుడుంబా క్రయవిక్రయాలు మాన్పించాం. దీంతో వారంతా ప్రభుత్వం ఇచ్చే ఆర్థికసాయంతో ఉపాధి పొందుతున్నారు.

– శ్రీధర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్

విన్నపాలు వినవలె..

జగిత్యాలటౌన్: జిల్లాకేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో సోమవారం అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ ఆరుణశ్రీ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ, పింఛన్ తదితర సమస్యల కోసం 124 మంది దరఖాస్తు చేసుకున్నారు. వినాయక చవితి సందర్భంగా హాల్‌లో డాక్టర్స్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. అధికారులు పూజలు పూర్తయ్యేవరకు అర్జీలు స్వీకరించకపోవడంతో ఉదయం 11 గంటల వరకు ప్రజలు నిరీక్షించారు.



అర్జీలు స్వీకరిస్తున్న డీఆర్‌డీఏ పీడీ ఆరుణశ్రీ

డయాలసిస్ మిషన్ ప్రారంభించాలి



మా తండ్రి పురుషోత్తంకు కిడ్నీలు చెడిపోయాయి. తరచూ నిజామాబాద్ వెళ్లి చికిత్స పొందుతున్నాం. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులవ్వడమే కాక.. ఖర్చు భారమౌతోంది. జిల్లాకేంద్ర ప్రధాన ఆస్పత్రిలో డయాలసిస్ మిషన్ ఉన్నా ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. అధికారులు ప్రారంభించాలి.

– వెలుమ రాణి, రామన్నపేట, మల్యాల

అవార్డు కాపీ ఇప్పించండి



గ్రామ శివారులో సర్వే నం.228లో ఎకరం వ్యవసాయ భూమి పట్టా ఉంది. అవసరం నిమిత్తం భూమి విక్రయించా. రిజిస్ట్రేషన్ నిమిత్తం కార్యాలయనికి వెళ్తే ఎస్సారెస్పీ కాలువను ఆనుకొని ఉంది. ఎన్వోసీతోపాటు అవార్డు కాపీ ఇప్పించాలి.

– క్యాస జితేందర్, బతికెపల్లి, పెగడపల్లి

ఉపాధి కల్పించాలి



2సంవత్సరాల క్రితం ఓ ప్రమాదం జరిగి కాలు కోల్పోయా. వికలాంగుల పింఛన్‌తో బతుకు సాగించడం కష్టంగా ఉంది. ఏదైనా ఉద్యోగం ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలి.

– గంప సురేష్, జగిత్యాల

నృసింహుని సన్నిధిలో మంత్రి పూజలు



పూజలు నిర్వహిస్తున్న మంత్రి, చీఫ్‌విప్

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ఉన్నారు. వీరికి ఆలయం తరఫున అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి స్వామివారి శేషవస్త్రాలు కప్పి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఆలయ ఈవో సుప్రియ, ఎంపీపీ మమత, సర్పంచ్ సంగి సత్తమ్మ, పీఏసీఎస్ చైర్మన్ బాదినేని రాజేందర్, వైస్ ఎంపీపీ అయ్యోరి రాజేష్, నాయకులు మల్లేశం, భరతపు మంజుల ఆసిఫ్, ధర్మకర్తలు తదితరులున్నారు.

అలరించిన అంధ కళాకారుల సంగీత విభావరి

కోరుట్లటౌన్: చూపులేకున్నా.. తమ పాటలతో అందరినీ మైమరిపించారు అంధకళాకారులు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డీసెంట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్య ంలో కోరుట్లలో డివైన్ ఛారిటబుల్ ట్రస్ట్ అంధ కళాకారులతో భక్తి సంగీత విభావరి ఏర్పాటు చేశారు. కళాకారులు తమ పాటలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ శీలం వేణు, కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ.. కళాకారుల ఆశయం గొప్పదన్నారు. సమాజహిత కార్యక్రమాలు చేపడుతున్న డీసెంట్ యూత్ వారు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో రుద్ర శ్రీనివాస్, దిలీప్‌రావు, చెన్న విశ్వనాథం, చింతకింది రాంప్రసాద్, మంచాల జగన్, యూత్ అధ్యక్షులు మారుపాక రాజేష్, కార్తిక్, మహేష్, శేఖర్, విజయ్, మల్లేష్, రాజు, ప్రశాంత్, వంశీ, విజయ్, లక్ష్మీనారాయణ, గణేష్, కిషోర్, సాయిరాం పాల్గొన్నారు.



పాట పాడుతున్న అంధ కళాకారుడు

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

జగిత్యాల: ఉపాధ్యాయులు, ఉద్యోగుల పాలిట గుదిబండగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని జాక్టో ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. తహశీల్ చౌరస్తా మీదుగా కొత్తబస్టాండ్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అక్కడి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని, సెప్టెంబర్ 1న పింఛన్ విఘాత దినంగా ప్రకటిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులంతా మాస్ క్యాజువల్‌లీవ్‌తో ప్రభుత్వ వైఖరిపట్ల తీవ్ర నిరసనకు సమాయత్తం కావాలని అన్నారు. కార్యక్రమంలో జాక్టో స్టీరింగ్ కమిటీ నాయకులు సూద రాజేందర్, తుంగూరి సురేశ్, కట్ట రవీంద్రాచారి, రవీందర్, బోగ రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, రియాజోద్దీన్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, రాజమల్లు, సతీశ్, సాయికృష్ణ, రఘుపతియాదవ్, లక్ష్మీరాజం, శ్రీనివాస్, సమియోద్దీన్, మునీందర్, దివాకర్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి



మెట్‌పల్లి : సమావేశంలో పాల్గొన్న నాయకులు

అఖిలపక్ష సమావేశంలో తీర్మానం

కోరుట్లటౌన్: జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటుచేయాలని కోరుట్ల అఖిలపక్షం నాయకులు తీర్మానించారు. సోమవారం పట్టణంలోని ఐబీ గెస్ట్‌హౌస్‌లో అఖిలపక్షం నాయకులు సమావేశమయ్యారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు వైద్యవిద్యతోపాటు పేదరోగులకు ఉచిత వైద్య సేవలు అందాలంటే మెడికల్ కళాశాల ఏర్పాటు అనివార్యమన్నారు. సమావేశంలో అయిల్నేని సాగర్‌రావు, గిరి నాగభూషణం, బాజోజి భాస్కర్, బండ శంకర్, చెన్న విశ్వనాథం, రఫీయోద్దీన్, జిల్లా ధనుంజయ్, ఏఆర్.అక్బర్, తిరుమల వాసు, పేట భాస్కర్, గడ్డం మధు, లక్ష్మణ్, సుతారి రాములు, సద్గురు, పాతర్ల విజయ్, టీవీ సత్యం, బాలె శంకర్, గంగరాజం, హన్మాండ్లు పాల్గొన్నారు.

ఏర్పాటు చేయకుంటే ఆందోళనలు

మెట్‌పల్లి(కోరుట్ల): జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయకుంటే ఆందోళనలు చేయాలని అఖిలపక్షం నాయకులు స్పష్టంచేశారు. పట్టణంలో సమావేశమయ్యారు. ప్రతిజిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలని నిర్ణయించారు. కొమి రెడ్డి లింగారెడ్డి, బత్తిని శంకర్ గౌడ్, గంప శ్రీనివాస్, తోకల సత్యనారాయణ, గుంటుక సదాశివ్ తదితరులున్నారు.

రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

- రైతు బాగుంటేనే రాజ్యం బావుంటుంది
- పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి
- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

బీర్‌పూర్(జగిత్యాల): రైతు సంక్షేమాన్ని టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి గుట్ట సమీపంలో కొడిశెల ఒర్రె చెక్‌డ్యాంను పరిశీలించారు. వర్షాకాలంలో గుట్టలపై నుంచి వచ్చే నీటిని కాపాడుకునేందుకు రైతులు స్వయంకృషితో చెక్‌డ్యాం నిర్మాణానికి పూనుకోవడం గర్వకారణమన్నారు. దీనికి సంబంధించిన కట్టను పూర్తిస్థాయిలో నిర్మించేందుకు.. కట్ట ఎత్తు పెంచేందుకు ఇంజినీరింగ్ అధికారులతో సర్వే జరిపించి, అవసరమైన నిధులను సీడీపీ నుంచి మంజూరుచేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే ప్రతిఒక్కరూ రైతులేనని, రైతు బలోపేతం అయినప్పుడే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరిస్తోందని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని, ఉత్పత్తి వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని మద్దతు ధరను ప్రకటించాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని తెలిపారు. వరికి క్వింటాల్‌కు రూ.మూడు వేలు, పత్తి, పసుపు, మిరప పంటలకు రూ.10 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కర్నాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే అదనంగా పప్పుదినుసులకు రూ.500, వరికి రూ.200 బోనస్ రూపంలో రైతులకు చెల్లిస్తున్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా మిర్చికి రూ.1500 బోనస్‌గా ఇచ్చి మార్క్‌ఫెడ్ ద్వారా రూ.ఏడువేలకు కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు రూపాయి విదిల్చలేదన్నారు. సీఎం కేసీఆర్‌కు రైతు సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే వరికి మద్దతు ధర పోను మిగిలిన మొత్తం కలిపి క్వింటాల్‌కు రూ.రెండు వేలు చెల్లించాలన్నారు. బంజరు భూములు సాగుచేసే రైతులకు పెట్టుబడి రాయితీ రూ.4వేలు ఇవ్వబోమని చెప్పడం సరికాదని, ఈ నిర్ణయంతో దళితులు, అణగారినవర్గాల ప్రజలు నష్టపోయే ప్రమాదముందని పేర్కొన్నారు. రైతులను మభ్యపెట్టడానికే గ్రామాల్లో రైతు సంఘాల ఏర్పాటును ప్రభుత్వం తెరపైకి తెచ్చిందన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో కరెంట్ సమస్య ఉన్నట్లు తెలుసుకుని పరిష్కరించాలని ట్రాన్స్‌కో ఏడీ జవహర్‌నాయక్‌కు ఫోన్‌లో సూచించారు. పైఅంతస్తులో అదనపు గదుల నిర్మాణానికి, మరమ్మతుకు కృషిచేస్తానని పేర్కొన్నారు. గ్రామంలోని మున్నూరుకాపు సంఘం భవన మరమ్మతుకు నిధులు విడుదల చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ కొండ్ర రాంచందర్‌రెడ్డి, ఎంపీటీసీ మసర్తి జమున, ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు గుడిసె జితెందర్, మసర్తి రమేష్, అక్కినపల్లి సంపత్, బదినపల్లి శంకర్, రంగు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



చెక్‌డ్యాం పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



జగిత్యాలటౌన్: సమాన పనికి సమాన వేతనం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోట రాజేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్ట్ రెసిడెంటర్లు, ఉద్యోగులు, సిబ్బందికి ఆర్పీఎస్–2015కు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. సెలవులు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు ఆర్నెల్ల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు టీ.ఆగమయ్య, ఏ.భూమేశ్వర్, శ్యాంసుందర్, అనూప్, కేజీబీవీ నాయకులు పీ.గీత, ఆర్. శ్రీలత, స్రవంతి, మంజుల, శైలజ పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

జగిత్యాల: గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడాస్ఫూర్తిని చాటాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో ఎస్‌జీఎఫ్ అండర్–19 బాలబాలికలకు ఖోఖో పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. రసవత్తరంగా జరిగిన ఈ పోటీల్లో బాలుర విభాగంలో మంథని గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానం సాధించగా.. మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు రెండోస్థానం పొందారు. బాలికల విభాగంలో రామగుండం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి స్థానం, మల్లాపూర్ సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థులు రెండోస్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాపోటీల ఆర్గనైజింగ్ సెక్రటరి మధుజాన్సన్, పీడీలు హరిరామ్, రాజశేఖర్, అనూష పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న విజయలక్ష్మి





గొల్లపల్లి: మండలంలోని ఇబ్రహీంనగర్‌లో మురికి నీటిగుంతలతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. వర్షాలకు గుంతల్లో నీరు నిల్వడంతో దోమల బెడద ఎక్కువైంది. పాలకులు నీటి గుంతలు పూడ్చివేయించి మురిగుకాలువల మరమ్మతులు చేయించాలి. బావుల్లో క్లోరినేషన్ చేయాలి. **-కిష్టంపేట రమేశ్‌రెడ్డి**

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

తీరనున్న సాగునీటి కల

- నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు
- ఎత్తిపోతల పథకాలు ప్రారంభం



లిఫ్ట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, చీఫ్‌విప్, ఎంపీ

ధర్మపురి: కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులకు సాగు నీటి కల తీరనుందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మండలంలోని రాయపట్నం, తిమ్మాపూర్ గ్రామాల్లో రూ.32 కోట్లతో నిర్మించిన రెండు ఎత్తిపోతల పథకాలను సోమవారం ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, పెద్దపెల్లి ఎంపీ బాల్క సుమన్‌తో కలిసి ప్రారంభించారు. రాయపట్నంలో ఆయన మాట్లాడుతూ.. తిమ్మాపూర్, రాయపట్నం లిఫ్ట్ ద్వారా 3,400 ఎకరాలకు సాగు నీరందుతుందని చెప్పారు. ఎల్లంపల్లి జలాశయం కాళేశ్వరంలో అంతర్భాగం కాబోతుండడంతో వచ్చే సంవత్సరం ఈ రెండు లిఫ్ట్‌ల కింద ఉన్న రైతులు రెండు పంటలు పండించుకోవచ్చని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటితో టూరిజం, మత్స్య సంపద విరాజిల్లుతుందన్నారు. రూ. 806 కోట్లతో ఎస్సారెస్పీ కాలువలను ఆధునీకరించబోతున్నామని పేర్కొన్నారు. చీఫ్‌విఫ్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తిమ్మాపూర్, రాయపట్నం లిఫ్ట్‌లను ప్రారంభించి ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంత్రి హరీశ్‌రావు లిఫ్ట్‌లన్నీ పూర్తి చేయించి సాగు నీరు తెలంగాణ ప్రజల అదృష్టమన్నారు. గోదావరి తీరప్రాంతంలో పూర్తి చేసుకుంటున్న రాజారం, జైనా, దొంతాపూర్ స్కీంలను నెలలోపు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ కొండపల్లి మమత, జెడ్పీటీసీ బాదినేని రాజమణి, ధర్మపురి ఆలయ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అయ్యోరి రాజేశ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అల్లం దేవమ్మ, సర్పంచులు శంకరయ్య, తిరుపతి, ఎంపీటీసీలు కస్తూరి రాధ, ఈర్ల మొండయ్య, నాయకులు మల్లేశం, భరతపు మంజుల, మ్యాన శంకర్, ఎస్ మహేశ్, అనంతుల లక్ష్మణ్ ఉన్నారు.

న్యూస్ బాక్స్

సీపీఎస్ రద్దు చేయాలి

పెగడపల్లి: ఉద్యోగలకు కంట్రీబ్యూటరీ పెన్సన్ స్కీం విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని టీఎస్పీసీఈఏ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రఫీ, శివపాల్‌సింగ్, గంగాధర్ ఉన్నారు.

మండపాలు తనిఖీ చేసిన ఎస్సై

పెగడపల్లి: పెగడపల్లిలో ఏర్పాటు చేసిన వినియక మండపాలను సోమవారం సాయంత్రం ఎస్సై వెంకట్‌రెడ్డి తనిఖీ చేశారు. నిర్వాహకులు నిబంధనల మేరకు ఉత్సవాలు కొనసాగించాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి అపశ్రుతులకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

పెగడపల్లి: స్థానిక విద్యా వనరుల కేంద్రంలో పెగపడల్లి, బతికపల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సోమవారం జరిగింది. తెలుగు రాయడం, చదువడం, నేర్పించే విధానం, గణితం చతుర్విద ప్రక్రియలపై కార్యాచరణ ప్రణాళిక తయారు చేశారు. అభ్యసన అభివృద్ధి, కనీస సామర్థ్యాలపై ఆర్పీలు రోహిణీ, లచ్చయ్య ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఎంఈవో అంజారెడ్డి, సీఆర్పీలు పాల్గొన్నారు.

చేతిపంపు ఏర్పాటు

పెగడపల్లి: మండలంలోని నంచర్ల బీసీ కాలనీలో చేతి పంపును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నాగలక్ష్మి తెలిపారు. ఈ ప్రాంతంలో నీటి కొరత ఉన్నందున ఫాతిమా ఆడోరేషన్ సొసైటీ దృష్టికి తీసికెళ్లగా వారు బోరువేసి చేతిపంపును బిగించారు. చేతిపంపును సోమవారం ప్రారంభించారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్, విండో డైరెక్టర్ మహేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మురళి, విమల, రాములుగౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈఈని సస్పెండ్ చేయాలి

- శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలి
- ప్రభుత్వ సలహాదారు వివేక్



శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న వివేక్

వెల్గటూరు: యువ ఇంజినీర్ దేవి శ్రీకాంత్ మృతికి కారణమైన పంచాయతీరాజ్ ఈఈని వెంటనే ఉద్యోగంలో నుంచి సస్పెండ్‌చేసి అరెస్ట్ చేయాలని ప్రభుత్వ సలహాదారు డా.వివేకానంద్ అన్నారు. మండలంలోని ఎండపల్లి గ్రామానికి వివేకానంద్ సోమవారం విచ్చేసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వివేకానంద్ విలేకరులతో మాట్లాడారు. పంచాయతీరాజ్ ఈఈ రఘువీరారెడ్డి వేధింపులతోనే ఆత్మహత్య చేసుకుంటున్నానని శ్రీకాంత్ సూసైడ్‌నోట్ రాశాడని.. సూసైడ్ నోట్‌ను మరణ వాంగ్మూలంగా భావించి ఈఈని ఉద్యోగంలో నుంచి తొలగించి, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కంటి తుడుపు చర్యగా ఈఎన్సీ సత్యనారాయరెడ్డి మృతుడి ఇంటికి వచ్చి, నిందితుడిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం సరైంది కాదన్నారు. ఉన్నతాధికారులు కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి పనులు చేయటంలో సహకరించాలి, కానీ వసూళ్ల కోసం వేధించటం విచారకరమన్నారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జిల్లా టీఆర్ఎస్ నాయకులు ఎండీ భషీర్, గాజుల మల్లేశ్, కాడె సూర్యనారాయణ, సజ్జత్, జాడి రాజేశం, చక్రపాణి, గాజులవిజయ్, సిరిమల్ల శ్రీధర్, కొప్పుల విద్యాసాగర్, పోషమల్లు, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి



గొల్లపల్లి: గొల్లపల్లిలోని బస్టాండ్ వద్ద బస్సుల కోసం రోడ్డు పైనే వేచి చూడాల్సి వస్తుంది. మండల కేంద్రం ఏర్పాటు అయి ఏళ్లు గడిచిన ఇంత వరకు బస్‌షెల్టర్ లేదు.వర్షానికి తడుస్తు ఎండకు ఎండుతు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రజల సౌకర్యార్థం బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి.

-వెలిచాల బుచ్చయ్య, గొల్లపల్లి

పూడిక తీయండి



గ్రామాల్లోని పలు వాడల్లో మురుగు కాలువల్లో పూడిక తొలగించాలి. వర్షాలకు మురికి కాలువలు నిండి రోడ్లపై ప్రవహించడంతో దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో రోగాల బారిన పడుతున్నాం. ఇప్పటికైన అధికారులు స్పందించి మురికి కాలువలు శుభ్రం చేయించాలి.

-మల్లారెడ్డి, గోవిందపల్లి

ఉపాధ్యాయుల సామూహిక సెలవుకు వినతి



వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

వెల్గటూరు: మండలంలోని సీపీఎస్ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కోసం ఎంఈవో చంద్రయ్యకు సోమవారం వినతిపత్రం అందించారు. సీపీఎస్‌తో ఉపాధ్యాయుల్లో సామాజిక భద్రత లోపిస్తుందన్నారు. తెలంగాణలో కేసీఆర్ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈమేరకు సెప్టెంబర్ 1న ఖిలాఫత్ దివస్‌ను పురస్కరించుకుని సీపీఎస్ ఉపాధ్యాయులందరికి సామూహిక సెలవు ప్రకటించాలని వినతిపత్రంలో కోరారు. జోగం శ్రీను, డి.సత్యం. డి.సంపత్, రవి, శ్రీనివాస్ ఉన్నారు.

వెండితెర



లై: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

జబ్‌హరీ..మెట్‌సెజల్:
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

గణనాథుడికి పూజలు



పూజలు చేస్తున్న ప్రభుత్వ సలహాదారు వివేక్



ధర్మపురిలో పూజ చేస్తున్న భక్తులు

ధర్మపురి: ధర్మపురిలో ధమ్ మార్ ధమ్ యూత్ ఆధ్వర్యంలో మట్టితో చేసిన 11 ఫీట్ల పర్యావరణ గణపతిని ఏర్పాటు చేశారు. 11 ఏళ్లుగా యూత్ ఆధ్వర్యంలో గణపతిని ప్రతిష్ఠిస్తున్నారు. గత నాలుగేళ్ల నుంచి పర్యావరణ రక్షణ కోసం మట్టి వినాయకులను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా మట్టితో చేసిన చిన్నవిగ్రహాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు.

గొల్లపల్లి: మండలంలోని బీంరాజ్‌పల్లి, గొల్లపల్లి, చిల్వాకోడూర్ గ్రామాల్లో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

రాజారాంపల్లిలో వివేక్ పూజలు

వెల్గటూరు: మండలంలోని రాజారాంపల్లిలో వినాయకుడికి ప్రభుత్వ సలహాదారు డా.వివేకానంద ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పదిర నారాయణరావు ఆయనకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎండీ బషీర్, కాడె సత్యనారాయణ, దేవి రాయలింగు, గాజుల మల్లేశ్, జాడి రాజేశం, సిరమల్ల శ్రీధర్, సజ్జత్, చక్రపాణి, న్యాతరి మల్లేశ్, పందిల్ల రాజేందర్‌రెడ్డి, గాజుల విజయ్, సత్యనారాయణరెడ్డి, కొప్పుల విద్యాసాగర్, పోష మల్లు, లచ్చయ్య పాల్గొన్నారు.



ధర్మపురిలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి

Zone Guide

దరఖాస్తులు ఆహ్వానం

పెగడపల్లి: మండలంలో ఐదు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో అంజారెడ్డి తెలిపారు. దరఖాస్తు ఫారాలను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఐదు నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు బాలురకు నెలకు రూ.వంద, బాలికలకు రూ.150 ఇస్తామని, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరణ



ధర్మపురి: సెప్టెంబర్ ఒకటిన చేపట్టే ఖిలాపత్ దివాస్ సామూహిక సెలవును విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌సీపీ మండల అధ్యక్షుడు ముత్తినేని శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బండారు సతీశ్ కోరారు. ధర్మపురిలోని ఎమ్మార్పీఎస్ భవన్‌లో సోమవారం సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలోని లక్షా ఇరువై వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు సీపీఎస్ విధానంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు గోవర్ధన్ రమేశ్, శ్రీనివాస్, వేణుగోపాల్, జనార్దన్, మహేశ్, దివాకర్ పాల్గొన్నారు.

బస్ షెల్టర్ పూర్తిచేయాలి



పెగడపల్లి: మండలంలోని నందగిరి పెద్దమ్మ గుడి సమీపంలో నిర్మించ తలపెట్టిన బస్‌షెల్టర్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఐదారేళ్ల కిందట బస్‌షెల్టర్ నిర్మించేందుకు మండల బీఆర్జీఎఫ్ నిధులు రూ. 1.50 లక్షలు కేటాయించారు. కొంత మేరకు నిర్మించి వదిలేశారు. మిగతా నిర్మాణ పనులకు నిధుల లేమితో అసంపూర్తిగా నిలిచిపోయింది. దాంతో వెచ్చించిన నిధులు వృథాగా పోతున్నాయని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బస్ షెల్టర్‌ను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మంత్రి హరీశ్‌రావుకు ఘన స్వాగతం

వెల్గటూరు: ధర్మపురి మండలం రాయపట్నంలో ఎత్తిపోతల పథకం ప్రారంభించడానికి వచ్చిన మంత్రి హరీశ్‌రావుకు వెల్గటూరు మండలం రాజారాంపల్లిలో ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రిని సన్మానించారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ పడిదం నారాయణ, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పదిర నారాయణరావు, అల్లె వెంకటేశ్ యాదవ్, రామిల్ల సునీల్, ఎండీ రియాజ్, గౌరీ, నూనె శ్రీనివాస్, చంద్రారెడ్డి, గెల్లి శేఖర్, శంకరయ్య, మల్లేశం ఉన్నారు.



మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఇంటర్వ్యూ

అనిల్ కుమార్
అంశం : ఈజీఎస్, హరితహారం
ఏపీవో, గొల్లపల్లి



గొల్లపల్లి:

ప్రశ్న: మండలంలో ఉపాధిహామీ కింద ఏయే పనులు కొనసాగుతున్నాయి?

జవాబు: మండలంలో ఉపాధిహామీ కింద హరితహారం మొక్కలకు కంచెలు నాటే పనులు కొనసాగుతున్నాయి.

ప్రశ్న: ఎక్కడెక్కడ కంచెలు ఏర్పాటు చేస్తున్నారు?

జవాబు: రోడ్డు వెంట, కమ్యూనిటీ స్థలాల్లో నాటిన మొక్కలకు కంచె ఏర్పాటు చేయిస్తున్నాం.

ప్రశ్న: మండలంలో ఎంత మంది కూలీలు పనులకు వస్తున్నారు? ఎన్ని జాబ్‌కార్డులు ఉన్నాయి?

జవాబు: ప్రతి రోజు సుమారు 260 నుంచి 280 మంది వరకు కూలీలు పనులకు వస్తున్నారు. మండలంలోని 26 గ్రామాల్లో 11,200 జాబ్ కార్డులు ఉన్నాయి.

ప్రశ్న: ఉపాధి కూలీలకు వేతనాలు గత మూడు నెలలుగా రావడం లేదు కదా?

జవాబు: వేతనాలు రావడం లేదన్నది నిజమే. ఒక్కోసారి ఆలస్యం అవుతుంది. తొందరలోనే వేతనాలు వస్తాయి.

ప్రశ్న: హరితహారంలో ఎన్ని మొక్కలు నాటాలన్నది లక్ష్యం? ఎన్ని నాటారు?

జవాబు: 10 లక్షలు మొక్కలు నాటాలన్నది లక్ష్యం. ఇప్పటి వరకు 80 శాతం మొక్కలు నాటాం. మిగితావి త్వరలోనే పూర్తి చేస్తాం.

అధ్వానంగా రోడ్డు

వెల్గటూరు: మండలంలోని గుల్లకోట అనుబంధ గ్రామం కోడిపుంజులపల్లికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. గుంతలుపడి బురదమయంగా మారడంతో నడవలేని పరిస్థితి నెలకొంది.

మీజిల్స్, రుబెల్లాను తరిమికొట్టాలి

గొల్లపల్లి: మీజిల్స్, రుబెల్లాను తరిమికొట్టాలని ఇన్‌చార్జి వైద్యాధికారి ఇందు అన్నారు. మండలంలోని భీంరాజ్‌పల్లి, ఆత్మకూర్, చెందోళి గ్రామాల్లో తట్టు, రుబెల్లా టీకాలు వేసినట్లు తెలిపారు.113 మంది చిన్నారులకు ఈ టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు ఉన్న పిల్లలకు తప్పని సరిగా మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలని సూచించారు. వీటితో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవని చెప్పారు. ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం చేయొచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం రూ మూడు వేలు విలువ చేసే ఈ టీకాను ఉచితంగా అందజేస్తుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమేశ్, నరేందర్, సర్పంచ్ రజిత, మల్లవ్వ, ఎల్లవ్వ, హెచ్‌వీ ద్వారక, ఏఎన్‌ఎంలు నిర్మల, సునీత, శైలజ, అంగన్‌వాడీ టీచర్లు, గంగలక్ష్మి, ప్రేమలత, సులోచన, సుశీల, రజిత పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది



కోరుట్ల పట్టణంలోని 22వ వార్డులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ తుమ్మచెట్లతో నిండి ప్రమాదకరంగా మారింది. వర్షం పడ్డప్పుడు తరచూ ఫీజులు కొట్టేస్తుంది. విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలి. -ఎండి. మోసిన్, కోరుట్ల

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

మురికిగుంతల కంపు

'ఇది పట్టణంలోని 22 వార్డులో జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలం. ఈ స్థలం యాజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో చెత్త, వర్షపు నీటితో నిండిపోయి మురికి గుంతగా తయారైంది. దీనివల్ల చుట్టూ నివాసముంటున్న ప్రజలు దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు'. ఇలా ఈ ఒక్క స్థలమే కాదు. పట్టణంలో వందల సంఖ్యలో ప్లాట్లు మురికి గుంతలుగా మారినప్పటికీ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

మెట్‌పల్లి: మెట్‌పల్లి మున్సిపాలిటీలో 24వార్డులు ఉండగా, 500 పైగానే ఖాళీ స్థలాలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం యాజమానులు తమ స్థలాలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలి. అంతే గాకుండా ప్రతి సంవత్సరం మున్సిపాలిటీకి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కాని మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో యాజమానులు పన్ను చెల్లించడం లేదు. అలాగే స్థలాలను పరిశుభ్రంగా ఉంచడంలోను నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీనివల్ల మున్సిపాలిటీకి పన్ను రూపంలో రావాల్సిన ఆదాయం రాకుండా పోవడమే కాకుండా అపరిశుభ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురికి గుంతలుగా మారిన ఖాళీ స్థలాలపై చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ వారు స్పందించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


మురికిగుంటగా మారిన ఖాళీ స్థలం

నోటీసులు ఇస్తున్నాం



ఖాళీ స్థలాలను గుర్తించే ప్రక్రియను కొన్ని నెలల క్రితమే మొదలుపెట్టాం. ఇప్పటికీ 300 మందిని గుర్తించి పన్ను చెల్లించాలని, నోటీసులు ఇచ్చాం. స్పందించకుంటే చర్యలు తీసుకుంటాం.

-నర్సయ్య, కమిషనర్

న్యూస్ బాక్స్

బతుకమ్మ చీరెల పంపిణీని పకడ్బందీగా చేపట్టాలి

మెట్‌పల్లి: వచ్చే నెలలో చేపట్టే బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ సుగుణాకర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం హరితహారం, బతుకమ్మ చీరెల పంపిణీపై గ్రామస్థాయి అధికారులతో వారు సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో కనకతారతో పాటు వీఆర్వోలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మండలానికి 35,748 బతుకమ్మ చీరెలు

కోరుట్లరూరల్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ ఆడపడుచులకు అందించే బతుకమ్మ చీరెలు మండలానికి 35వేల 748 మంజూరయినట్లు తహసీల్దార్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రూరల్‌కు 15,307, అర్బన్‌కు 20,441 బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తామన్నారు.

స్పోర్ట్స్ దుస్తులు అందజేత

మెట్‌పల్లి: మండలంలోని ఆత్మకూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం క్రాంతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. 18మంది విద్యార్థులకు రూ.10వేల విలువైన దుస్తులను ఈ సందర్భంగా అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మినిట్స్ బుక్ వివరాలు అందజేయాలని వినతి

మెట్‌పల్లి: ప్రస్తుత పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మినిట్స్ బుక్‌లో పొందుపర్చిన వివరాలను అందజేయాలని వైస్‌చైర్మన్ మార్గం గంగాధర్, టీఆర్‌ఎస్ నాయకులు సోమవారం కమిషనర్ నర్సయ్యను కలిసి వినతిపత్రం ఇచ్చారు. చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే అనుమానాలు కౌన్సిలర్లకు ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని తమ విన్నపం మేరకు వివరాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కని నర్సయ్యతో పాటు పార్టీ పట్టణాధ్యక్షుడు బర్ల సాయన్న, నాయకులు గైనీ శ్రీనివాస్, తుంగూరి మహేందర్, చెర్లపల్లి ఆనంద్, గజం రవి, ఎనగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రైతుల సన్మానం

మెట్‌పల్లి: కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును సోమవారం పట్టణంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేట రైతులు సన్మానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కొల్పోతున్న వారికి అధిక పరిహారం ఇప్పించినందుకు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నల్ల వెంకటేశ్, నోముల కృష్ణమూర్తి, పరమేశ్వర్, గంగాధర్, క్రాంతి, చిన్నయ్య, ఆశన్న పాల్గొన్నారు.


సన్మానిస్తున్న రైతులు

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మెట్‌పల్లి: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఎస్పీ మల్లారెడ్డి పేర్కొన్నారు. పట్టణ శివారులోని మనోహర్ గార్డెన్‌లో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైందని ఈ సమయంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణ, ప్రణాళికబద్ధంగా ముందుకు సాగితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చన్నారు. అనంతరం విశ్వవిద్యాలయానికి చెందిన అవినాశ్, సుమలత వ్యక్తిత్వ వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలన్న విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపన్యాసకులు కట్ట జగపతి, నర్సయ్య, జ్ఞానేశ్వర్, కిరణ్‌కుమార్, నరేందర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ మల్లారెడ్డి

వ్యక్తిత్వం అలవర్చుకోవాలి

కోరుట్లటౌన్: విద్యార్థి దశ నుంచే వ్యక్తిత్వ నిర్మాణం నిర్మించుకోవాలని బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం అవినాష్, సుమలత ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోమవారం పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాలులో పర్సనల్ డెవలప్‌మెంట్‌పై సెమినార్ నిర్వహించారు. జీవితంలో సక్సెస్ సూత్రాలు, మంచి మాటలు గుర్తుంచుకోవాలని తెలిపారు. చెడు వదిలిపెట్టి, మంచి విషయాలు స్వీకరించాలని విద్యార్థులకు తెలియజేశారు. ముందుగా విద్యార్థులకు ధ్యానం నేర్పించారు. నిర్వాహకులు బ్రహ్మకుమారీ రాజేశ్వరీ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఆవులను గోశాలకు తరలించాలి



కోరుట్ల పట్టణంలోని జాతీయ రహదారిపై అడ్డంగా ఉంటున్న ఆవులను గోశాలకు తరలించి, ట్రాఫిక్ సమస్యలు తొలగించాలి. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఒక్కోసారి ఆవులు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

-మంచాల జగన్, కోరుట్ల

సీసీ రోడ్డు బాగు చేయాలి

మున్సిపల్ సిబ్బంది కొత్త నల్లా పైప్‌లైన్ వేసే క్రమంలో సిమెంట్ రోడ్‌ను కట్ చేసి



పనులు పూర్తి చేశారు. కానీ సిమెంట్ రోడ్ మాత్రం బాగు చేయలేదు. దాంతో గుంతలు కావడంతో ఇబ్బందులు పడుతున్నాం. రాత్రివేళ ఈ దారి వెంట వెళ్ళేటపుడు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికై నా అధికారులు తగు చర్యలు చేపట్టి, సిసిరోడ్లు బాగు చేయాలి.

-ఆడెపు శేఖర్, కోరుట్ల



వెండితెర



తెలుగు

జయ జానకి నాయకా: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;
నేనే రాజు నేనే మంత్రి : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;
అర్జున్‌రెడ్డి: సాయికృష్ణ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;
లై: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

అడుగడుగునా భక్తిపారవశ్యం



కోరుట్లటౌన్: సీమ యూత్ గణనాథుడు



ఇబ్రహీంపట్నం: పూజలు చేస్తున్న తహసీల్దార్ సుజాత

కోరుట్లటౌన్: పట్టణంలోని వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం ఫ్రెండ్స్, అశ్వసేన, సీమ యూత్ గణేశ్ మంటపాల్లో గణపతి హోమం, ప్రత్యేక పూజలు అన్నదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, డాక్టర్ అనూప్‌రావు, లింగంయాదవ్, లక్ష్మీ నారాయణ, శ్రీధర్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని కొత్తదాం రాజుపల్లిలో రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద వినాయక నవ రాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం విశ్వేశ్వర పీఠం ప్రణవానంద స్వామి రెడ్డీస్ యూత్ గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరిపూర్‌లో తెలంగాణ టైగర్స్ యువజన సంఘం గణేశ్ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. జెడ్పీటీసీ ముత్తమ్మ, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, రాంరెడ్డి, నర్సారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని ముదిరాజ్ యూత్ వినాయక మంటపం వద్ద సోమవారం తహసీల్దార్ సుజాత, సర్పంచ్ లత పూజలు, అన్నదాన నిర్వహించారు.

మెట్‌పల్లి: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆజ్యాభిషేకం చేయగా కళానగర్ శ్రీరాంసేన మండపంలో సరస్వతీ పూజ, అంగడిబజార్ మండపంలో శివ కల్యాణం జరిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు నోట్ పుస్తకాలు, పలకలు అందజేశారు. రాంనగర్ యూత్ మండపం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.



మల్లాపూర్: కొత్తదాంరాజుపల్లి గణేష్ మండపం



మెట్‌పల్లి శివ కల్యాణంలో పాల్గొన్న భక్తులు

Zone Guide

విద్యుత్ బిల్లుల వసూలు

మల్లాపూర్: మండలంలోని మల్లాపూర్, కొత్త దాంరాజుపల్లి, సాతారం, ముత్యంపేట, రాఘవపేట గ్రామాలలో మంగళవారం విద్యుత్ బిల్లులు వసూలు చేయనున్నట్లు టీఎస్ ట్రాన్స్‌కో ఏఈ మనోహర్ తెలిపారు.

సిలిండర్ల సరఫరా

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్, ముత్యంపేట, రాఘవపేట, నడికుడ, మొగిలిపేట గ్రామాల్లో మంగళవారం సిలిండర్లను సరఫరా చేయనున్నట్లు సోమగిరి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకుడు తోట రాజం తెలిపారు.

నేడు ఇంటర్వ్యూలు

కథలాపూర్: ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నవారికి మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో భూమేశ్వర్ తెలిపారు. దరఖాస్తుదారులు ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు హాజరుకావాలని కోరారు.

30న పాఠశాల స్థాయి క్రీడలు

కథలాపూర్: కథలాపూర్‌లో ఈనెల 30, 31 తేదీల్లో పాఠశాల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ఆనందరావు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొనేలా పాఠశాల బాధ్యులు చొరవ చూపాలన్నారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తామన్నారు. కథలాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

కోరుట్లటౌన్: భవన నిర్మాణ కార్మికులు ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగపరుచుకోవాలని మున్సిపల్ చైర్మన్ శీలం వేణు, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.ఎ. కుమార్ సోమవారం పేర్కొన్నారు. నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషియన్, తాపీ మేస్త్రి, ప్లంబర్, పేయింటర్ ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 15 రోజులు న్యాక్ సెంటర్‌లో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. శిక్షణ కాలంలో రోజుకు రూ. 300 ఉపకార వేతనం, ఉచిత భోజనం, వసతి ఉంటుందన్నారు. శిక్షణ సమయంలో షుస్, హెల్మెట్, యూనిఫాం, బుక్స్, సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9440023115, 7989222362 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

11 మంది బైండోవర్

ఇబ్రహీంపట్నం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గోధూర్, తిమ్మాపూర్, డబ్బా గ్రామాలకు చెందిన 11 మంది గుడుంబా ఆధారిత కుటుంబాల పునరావాస పథకం పొందినవారిని ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ సోమవారం బైండోవర్ చేశారు. ప్రభుత్వం నుంచి గొర్రెలను పొందిన గోధూర్ గ్రామానికి చెందిన గుజ్జ గంగరాం, దారంగుల గంగాధర్, అల్లెపు ఎర్రయ్య, ఇరుగదిండ్ల నర్సు, దారంగుల కళ, సంపంగి ఎల్లయ్య, కుంచెపు వెంకటి, దండుగుల దుగ్గయ్య, తిమ్మాపూర్‌కు చెందిన నర్సయ్య, బర్రెలను పొందిన డబ్బా గ్రామానికి చెందిన జక్కుల మల్లయ్యను బైండోవర్ చేశారు. ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి పాల్గొన్నారు.

బస్టాండ్‌కు స్థలం కేటాయించాలి

కోరుట్లరూరల్: మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిలాపూర్ లో మినీ బస్టాండ్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని సోమవారం తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం ఇచ్చారు. బస్టాండ్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంబేద్కర్ యువసేన, యూత్ సభ్యులు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

మల్లాపూర్: మండలంలోని రాఘవపేటలో దాతలు విరాళంగా అందించిన రూ.20వేల నగదుతో పాటు బట్టలను బాధిత కుటుంబాలకు లయన్స్ క్లబ్ చైర్మన్ దేవ మల్లయ్య సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన తుమ్మనపల్లి సాయినిఖిల్, నిఖిత, దుబాయిలో మృతి చెందిన మంగళారపు రాజేందర్ కుటుంబసభ్యులకు జేసీబీ కంపెనీ సెల్స్ మేనేజర్ మ్యాక రమేశ్ నగదు, బట్టలు అందించారని తెలిపారు. అందుకు ఏఎంసీ చైర్మన్ తోట శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ గురిజేల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు బద్దం నర్సారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగు రాంరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు అమినోద్దీన్, ప్రధానోపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రాధాన్యం

మెట్‌పల్లి: నిధుల కేటాయింపులో రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి తగిన ప్రాధాన్యం ఇస్తామని చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి తెలిపారు. స్థానిక చైతన్యనగర్‌లో రూ.3లక్షల నిధులతో నిర్మించే మురికి కాల్వ పనులను సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం 11, 12వార్డుల్లో పర్యటించారు. కమిషనర్ నర్సయ్య, కౌన్సిలర్లు గంగారాం, మీనా పాల్గొన్నారు.

కనక సోమేశ్వరస్వామి ఆదాయం రూ.1.72లక్షలు

మల్లాపూర్: మండల కేంద్రంలోని సోమేశ్వర కొండ వద్ద సోమవారం శ్రావణ మాసంలో శ్రీ కనక సోమేశ్వరస్వామి ఆలయం హుండీ, ఆదాయ వివరాలను ఆలయ కమిటీ సభ్యులు ప్రకటించారు. శ్రావణ మాసంలో సోమేశ్వర కొండపైకి 5 సోమవారాల్లో వేలాదిగా భక్తులు తరలివచ్చి శ్రీ కనక సోమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ రాజరెడ్డి, ఎంపీటీసీ గంగరాజం, వీఎస్ఎస్ చైర్మన్ రవీందర్ సమక్షంలో ఆదాయ, ఖర్చు వివరాలను తెలిపారు. ఆదాయం రూ.1,72,938, ఖర్చు రూ.76,835, మిగులు రూ.96,103గా ప్రకటించారు. కమిటీ చైర్మన్ రాజగంగారాం, సభ్యులు కోప్పెల రవీందర్‌రెడ్డి, గోపిడి రమేశ్‌రెడ్డి, వేలమల రాజరెడ్డి, శివ రాంకిషన్, నాయకులు అల్లూరి ఆదిరెడ్డి, ముద్దం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఎం.స్వప్న
అంశం : కస్తూర్బా పాఠశాల
ప్రత్యేకాధికారి, కథలాపూర్



కథలాపూర్:

ప్రశ్న: కథలాపూర్‌లో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో ఎంతమంది విద్యార్థినులు ఉన్నారు?
జవాబు: ప్రస్తుతం ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 150 మంది విద్యార్థినులు ఉన్నారు.

ప్రశ్న: కేజీబీవీలో ఎలాంటి విద్యార్థినులను చేర్చుకుంటారు.?
జవాబు: డ్రాపౌట్స్, నిరుపేదలు, అనాథ ఆడ పిల్లలను అక్కున చేర్చుకుంటాం.

ప్రశ్న: ఎలాంటి విద్యాబోధన అందిస్తున్నారు.?
జవాబు: కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా విద్యను అందిస్తున్నాం. విద్యార్థినులకు చదువుతోపాటు టైలరింగ్, అల్లికలు, బొమ్మలు తయారీ, కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నాం.

ప్రశ్న: కేజీబీవీ ఆవరణలో ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు.?
జవాబు: హరితహారం కార్యక్రమంలో భాగంగా 200 మొక్కలు నాటాం. విద్యార్థినులు శ్రద్ధవహించి ప్రతీరోజు మొక్కలకు నీళ్లు పోస్తున్నారు. పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపి పాఠశాల రోడ్డును బాగు చేయించారు.

అలుపెరగని ఆట

- క్రీడల్లో సత్తా చాటుతున్న జిల్లా వాసులు
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ
- నేడు 'జాతీయ క్రీడా దినోత్సవం'



క్రికెట్ అనగానే సచిన్, ధోనీ గుర్తుకొస్తారు. టెన్నీస్‌లో సోనియా మిర్జా, బాడ్మింటన్‌లో సైనా నెహ్వాల్, పీవీ.సింధు, చదరంగంలో విశ్వనాథ్ ఆనంద్ వీరంతా ఆటలతోనే గుర్తింపు పొందారు. ఆయా ఆటల్లో వారి ప్రావీణ్యం ప్రదర్శిస్తున్నారు. ఎందరో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారుల స్ఫూర్తితో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు జాతీయ అంతర్జాతీయ క్రీడావేదికలపై ప్రతిభ కనబరుస్తున్నారు. జిల్లా కీర్తిని చాటుతున్నారు. పేదరికాన్ని, వైకల్యాన్ని జయించి క్రీడా విజేతలుగా నిలిచారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కొంతమంది విజయగాథ..



పరుగు పెడితే పతకమే..

- జాతీయక్రీడల్లో రాణిస్తున్న ఎండపల్లి చిన్నారులు

వెల్గటూరు(ధర్మపురి): పరుగే ప్రాణంగా ట్రాక్‌పై దిగితేనే వింటి నుంచి విడిచిన బాణంలా గమ్యాన్ని చేరుతూ పథకాల పంట పండిస్తున్నారు వెలగటూర్ మండలం ఎండపల్లి చిన్నారులు. అలాగని వారంతా ఎక్కడో పట్నంలో ఉండి చేయితిరిగిన గురువుల మధ్యన శిక్షణ పొందలేదు. స్థానిక హైస్కూల్లో చదువుతూ జాతీయక్రీడాకారుడైన బైకని కొమురయ్య ఆధ్వర్యంలో గ్రామ శివారులో ఉన్న బైపాస్‌రోడ్డునే ట్రాక్ కాగా మార్చుకున్నారు. చిన్నపాటి స్కూల్ గ్రౌండే శిక్షణ కేంద్రంగా శిక్షణ పొంది జాతీయస్థాయిలో రాణిస్తూ పరుగుల వీరులుగా గుర్తింపు సాధిస్తున్నారు.

క్రీడా గ్రామంగా ఎండపల్లి


జాతీయస్థాయిలో ఎండపల్లి క్రీడాగ్రామంగా గుర్తింపు సాధించింది. ఎండపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థుల వాలీబాల్ ప్రతిభ మూడు దశాబ్దాలుగా జిల్లా వాసులకు సుపరిచితమే. ఇటీవల జాతీయ క్రీడాకారుడు బైకని కొమురయ్య ప్రోత్సాహంతో గ్రామం నుంచి మెరికల్లాంటి పరుగల చిరుతలు వెలుగులోకి వచ్చారు. వారు క్రాస్‌కంట్రీ, రేస్‌వాకింగ్ రిలే అథ్లెటిక్స్‌రన్నింగ్‌లో ఏస్థాయి పోటీలయినా సరే పథకాలు సాధించటమే వారి లక్ష్యం.

జాతీయస్థాయికి ఎదగాలి..



పరుగు పందెంలో ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి నిత్యం శిక్షణ ఇస్తున్నా. నేను ధర్మారం మోడల్‌స్కూల్లో పీఈటీగా పని చేస్తున్నాను. ఎండపల్లి క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దటమే నా లక్ష్యం.

– బైకని కొమురయ్య, జాతీయ క్రీడాకారుడు, కోచ్



ట్రాక్‌పై ఎక్కితే పతకం సాధించుడే

ఇంటర్ చదువుతున్న శ్రీకాంత ట్రాక్‌పై ఎక్కితే పతకం ఖాయం. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఇతనికి పరుగు పందెంపై ఉన్న శ్రద్ధ పట్టుదల సాయ్ సెలక్షన్స్ వరకు తీసుకెళ్లాయి. ఇటీవల తెలంగాణ స్థాయిలో జరిగిన సెలక్షన్‌లో మెదక్‌లోని సాయ్‌కి ఎంపికయ్యాడు.

జాతీయస్థాయిలో రాణిస్తున్న శివాని



ఎండపల్లి హైస్కూల్లో 7వ తరగతి చదువుతోంది. ఒక్కసారైనా జాతీయ క్రీడల్లో పతకం సాధించాలని లక్ష్యంతో జాతీయ క్రీడల్లో రాణిస్తోంది. ఇప్పటికే వడోదర, వైజాగ్‌లో జరిగిన 300 మీటర్స్ పరగు పందెంలో జాతీయ అథ్లెటిక్స్‌లో పాల్గొంది. 8 స్టేట్ మీట్లలో ఒక గోల్డ్ ఒక సిల్వర్ మెడల్ సాధించింది.

నడకలో ఇతడికి లేదు సాటి



నడక పోటీల్లో చీకటి నవీన్ కుమార్ పతకాల పంటను పండిస్తున్నాడు. ట్రాక్ పై రేస్‌వాకింగ్ మొదలయిందంటే ఎవరికీ ఛాన్స్ ఇవ్వకుండా గమ్యానికి దూసుకెళ్తాడు. ఇతని ప్రతిభను గుర్తించి గత ఏడాది ఖమ్మం జిల్లాని సాయ్ కి ఎంపిక చేశారు.జాతీయ క్రీడల్లో బంగారు పథకం సాధించాలని లక్ష్యంతో దూసుకెళ్తున్నాడు.

కబడ్డీ కేరాఫ్ నూకలమర్రి

- 33 ఏండ్లుగా జిల్లా స్థాయి పోటీల నిర్వహణ
- జాతీయస్థాయిలో గుర్తింపు



కబడ్డీ ప్రాక్టీస్‌లో నూకలమర్రి యువత

వేములవాడ/వేములవాడఅర్బన్: కబడ్డీ అంటేనే నూకలమర్రి అని జిల్లావాసులు చెప్పుకుంటుంటారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కబడ్డీ ఆటే వారికి ఆటవిడుపు... ఆనందం... అహ్లాదం. ఆటే వారి ధ్యాస, మైదానమే వారికి మరోలోకం. పట్టుదలే వారి ఊపిరి, ఆత్మస్థైర్యమే వారి ఆయుధం. అందుకే వారంతా జాతీయస్థాయిలో రాణించి ఘన విజయాలు సాధించుకుంటూ అందరి మన్ననలు పొందారు. గిరిగీసి బరిలోకి దిగారంటే విజయం సొంతం కావాల్సిందే. అవతలి జట్టు ఎంత పటిష్టమైన స్థితిలో ఉన్నా... నూకలమర్రి కబడ్డీ ప్లేయర్లు తొడగొట్టి సవాల్ చేస్తూ వారి ఓడించేందుకు కంకణం కట్టుకుంటారు. మారుమూల ప్రాంతం నుంచి 20 మందికి పైగా జాతీయస్థాయి పోటీల్లో ఆడిన ఘనత వీరే దక్కించుకున్నారు.

కబడ్డీ ప్లేయర్లకు పుట్టినిల్లు

నూకలమర్రి అంటే ఒకనాటి కల్లోల పల్లె. 1980 దశకంలో చైతన్య బీజాలు పడ్డాయి. ఈ ప్రాంతంలో పని చేసిన విప్లవ పార్టీలు తమ కార్యకలాపాలను విస్తరించే దిశలో యువజన సంఘాలను ప్రోత్సహించాయి. ఈ క్రమంలోనే అప్పటి యువతరం అంతా యువజన సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. 1982లో చైతన్య యూత్‌క్లబ్ వెలిసింది. వీరి ప్రస్తానం స్పోర్ట్స్ క్లబ్‌లుగా పరిణతిచెందాయి. చదువులు కొనసాగిస్తూనే.. ఖాళీ సమయాల్లో కూలీ పనులు చేసుకుంటూ పైసాపైసా కూడబెట్టుకుని యువజన సంఘాలను బలోపేతం చేసుకున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామీణ క్రీడలు అంతరించిపోతున్న క్రమంలో కబడ్డీ జట్టు కట్టారు. క్రమక్రమంగా ఎదిగి ఈ గ్రామంలో ఇప్పటికే రెండు వందలకు పైగా క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కబడీ ఆడారు. ఇలా వీరి ప్రస్తానం మండల స్థాయి నుంచి మొదలుకుని జాతీయ స్థాయి వరకు కొనసాగుతూనే ఉంది. 1984 నుంచి ఏటా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఒకే కుటుంబంలోంచి ....

నూకలమర్రి గ్రామంలోని అనేక కుటుంబాల్లో ముగ్గురు, నల్గురు కబడ్డీ క్రీడాకారులుగా ఎదుగుతూ వచ్చారు. గ్రామానికి చెందిన రోమాల అంజయ్య, అతని కుమారుడు అంజనీకుమార్, కూతురు రోమాల మానసలు ఆడారు. గుగులోతు తిరుపతి, గుగులోతు సునీత అక్కా తమ్ముడు కబడ్డీ ఆడుతున్నారు. బొడ్డు రాములు, బొడ్డు నారాయణ సోదరులు జిల్లా స్థాయిలో రాణించారు. సీహెచ్.నర్సింగారావు, సంపత్‌రావు సోదరులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. గోలి మోహన్, తిరుపతి, సుమన్ ముగ్గురు సోదరులు కబడ్డీ మేటి ఆడగాల్లుగా నిలుస్తున్నారు. సామల్ల రజిత ఆమె సోదరుడు రజనీకుమార్‌లు కబడ్డీ రాణిస్తున్నారు. దొంతుల అంజనీకుమార్ ఆయన కుమారుడు దొంతుల అచ్యుత్, ఆయన సోదరుడు దొంతుల రాజులు కబడ్డీ ఆటలో కొనసాగుతున్నారు. గుగులోతు తిరుపతి, గుగులోతు గణేశ్ సోదరులు. కొమ్ము దేవయ్య, కొమ్ము రణధీర్ సోదరులు. గంగుల అనూష సోదరుడు మహేశ్ కబడ్డీ క్రీడాకారులే.

చిన్నబోయిన వైకల్యం..

- జాతీయ, అంతర్జాతీయక్రీడా పోటీల్లో ఫారూఖ్ అహ్మద్ సత్తా
- 60కి పైగా పతకాలు



సాధించిన పతకాలు, కప్పులు

కరీంనగర్‌స్పోర్ట్స్: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు.. శోధించి సాధించాలనే ధీమాతో ఉన్నప్పుడే విజయం మీ ముగింట వాలిపోతుందంటారు.. అంతేనా అనుకుంటే సంకల్పం ముందు వైకల్యం బలాదూర్ అని నిరూపించాడు కరీంనగర్‌కు చెందిన దివ్యాంగ క్రీడకారుడు ఫారూఖ్ అహ్మద్. 2002 నుంచి తన క్రీడా పయనంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాష్ట్రానికి, దేశానికి ప్రాతినిధ్యం వహించి 60 కిపైగా పతకాలు సాధించాడు ఈ ఆటోవాలా. కరీంనగర్ కార్ఖానగడ్డకు చెందిన ఫారూఖ్ అహ్మద్‌కు మూడేళ్ల వయసులోనే పోలియో సోకింది. అప్పటి నుంచి వీలుచైర్‌కే పరిమితమయ్యాడు. ఏదైనా సాధించాలనే తపన తన వయసు పెరిగిన కొద్దీ ఆశయం మరింత ధృడంగా చేసుకున్నాడు. చిన్నతనంలోనే గల్లీలో ఆటలు ఆడుతూ ఆటలపై ఆసక్తి పెంచుకున్నాడు. తొలుత బ్యాడ్మింటన్, ఫెన్సింగ్‌లో రాణించి ఆపై పారా ఒలింపిక్ లాంటి మెగా పోటీల్లో పాల్గొని తదుపరి వీల్‌చైర్ అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన అంతర్జాతీయ వీల్‌చైర్ క్రికెట్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించి ఫైనల్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీశాడు.

జాగ్రఫీ చానల్‌తో...

తొలుత పారా ఒలింపిక్‌లో బ్యాడ్మింటన్, ఫెన్సింగ్ క్రీడల్లో పాల్గొని ఎన్నో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించాడు. ఓరోజు ఇంట్లో నేషనల్ జాగ్రఫీ చానల్ చూస్తుండగా అందులో వీల్‌చైర్‌తో క్రికెట్ పోటీలు ఆడుతున్న దృశ్యాన్ని చూసిన ఫారూఖ్ తను కూడా క్రికెట్ ఆడాలనే ఆశయాన్ని పెట్టుకున్నాడు. స్నేహితుల సహాయంతో క్రికెట్ ప్రాక్టీస్ చేశాడు. నేడు విజయం సాధించాడు.

ప్రోత్సహించండి

2002 నుంచి నా క్రీడా ప్రస్థానం మొదలైంది. ప్రతీసారి పాల్గొన్న పోటీల్లో ఎన్నో ఆర్థిక పరమైన ఇబ్బందులు. ఇన్ని పతకాలు సాధించినా కనీసం ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం అందకపోవడం నిరుత్సాహ పరుస్తుంది. పక్కదేశాలు వికలాంగులు ఆటల్లో రాణిస్తే ఆర్థికంగా, ఉద్యోగ పరంగా ఆవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తే మరిన్ని పతకాలు తీసుకొస్తా.

–ఫారూఖ్ అహ్మద్

ఆటో నడుపుతూ... అప్పు చేస్తూ...

జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనాలంటేనే ఆర్థికభారం. వికలాంగుల క్రీడల్లో పాల్గొనాలంటే మరొకరిసాయం ఉండాల్సిందే. అలాంటిది దేశ క్రీడ పతకాన్ని రెపరెపలాడించాలనే ధ్యేయాన్ని పెట్టుకున్న ఫారూఖ్ అహ్మద్ 15 ఏళ్లుగా ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఒక్కో మెట్టు ఎక్కాడు. జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనప్పుడల్లా ఎంత సంబురపడ్డాడో అంతే భయపడేవాడు. పోటీల్లో పాల్గొనాలంటే ఆర్థికంగా ఉండాలి. ఖర్చుల కోసం ఆటో నడుపుతూ అప్పులు చేస్తూ పోటీల్లో పాల్గొని దేశానికి పతకాలు తెచ్చిపెట్టాడు. ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి ప్రోత్సాహకం అదించకపోవడం గమనార్హం.

రుద్రంగి నుంచి ఢిల్లీ వరకు..

- సామాన్య కుటుంబంలో పుట్టి జాతీయ క్రీడాకారుడిగా ఎదిగిన బాబు

రుద్రంగి(చందుర్తి): రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సింగారపు నర్సవ్వ–పోశయ్య దంపతుల రెండో సంతానంలో బాబు. వైకల్యంతోనే జన్మించాడు. పోలియో కారణంగా అతని కుడికాలు పూర్తిగా చచ్చుబడింది. తల్లిదండ్రులు కూలీపని చేస్తూ బాబును స్థానిక సర్కార్ బడిలోనే పదో తరగతి వరకు చదివించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో చదువుకు స్వస్తి చెప్పాడు. కానీ వాలీబాల్ తోపాటు బ్యాడ్మింటన్‌లో రాణించాలనే లక్ష్యాన్ని వదులుకోలేదు. తోటి క్రీడాకారులు ఆడే విధానాన్ని చూసే ఆటల్లో నైపుణ్యం పెంచుకున్నాడు. రాష్ట్రంలో జరిగే పోటల్లో పాల్గొని సత్తా చాటుతున్నాడు.

2013 ప్రారంభమై జాతీయ పోటీల ప్రస్థానం

- గల్లీ ఆటగాడు అనుకున్న బాబు ఢిల్లీ ఆటగానికి ముందు వరుసలో నిలిచాడు. 2013లో జాతీయస్థాయికి ఎదిగాడు. 2013, సెప్టెంబర్ 13, 14లో చెన్నయ్‌లో జరిగినా జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో కాంస్య పతకం సాధించా4డు.
- ఇదే సంవత్సరం అక్టోబర్ 21, 22లో బీహార్‌లోని బుద్ధగయాలో జరిగిన ఇంటర్నేషనల్ వాలీబాల్ టోర్నమెంటులో రజత పతకం గెలిచాడు.
- 2014లో జరిగిన జాతీయ వాలీబాల్ టోర్నమెంటులో బంగారు పతకం సాధించాడు.
- 2015 డిసెంబర్‌లో కోయంబత్తూరు జాతీయస్థాయి సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో తెలంగాణ జట్టుకు సారథిగా వ్యవహరించాడు.
- 2016, జనవరిలో శ్రీలంక రాజధాని కొంలబోలో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో జాతీయ క్రీడాకారుడిగా ఆడాడు. ఇప్పటి వరకు పలు టోర్నమెంటుల్లో పాల్గొని అనేక పథకాలు సాధించాడు.



కప్పు సాధించన జాతీయ జట్టులో బాబు

ప్రోత్సాహం కరువైనా..

తల్లిదండ్రుల రొక్కాడితేగానీ డొక్క నిండదని తెలుసు. కుటుంబ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువైనా అనుకున్న లక్ష్యానికి పేదరికం అడ్డుకాకూడదని అనుకున్నాడు. తాను కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచి తన సొంత ఖర్చులకు కొంత సంపాదించుకోవాలన్న తపన కలిగింది. ఏ పని చేయడం సాధ్యం కాదని తెలిసినా కూడా ఆటలు ఆడేందుకు వెళ్లేందుకు కావాల్సిన జేబు ఖర్చులకు గ్రామాల్లో బిల్డింగ్‌లకు పెయింట్ వేసే పనిని చేపట్టాడు. వచ్చిన డబ్బుల పోగు చేసుకుని ప్రయాణ వ్యయాలకు ఖర్చు చేసుకుంటున్నాడు. తెలంగాణ ప్రభుత్వం సాయం అందించాలని కోరుతున్నాడు.

పారా ఒలింపిక్ అధ్యక్షుడిగా ...

తెలంగాణ వాలీబాల్ పారా ఒలింపిక్ అసోషియేషన్‌లో జాయింట్ సెక్రటరీతోపాటు కెప్టెన్‌గా సింగారపు బాబు బాధ్యతలు వహిస్తున్నాడు. అంతేకాకుండా తెలంగాణ పారా ఒలింపిక్ అసోషియేషన్ జాయింట్ సెక్రటరీగా పదవిలో ఉన్నాడు. పదవులు ఉన్నా , ప్రాతినిధ్యం వహిస్తున్నా ప్రోత్సాహం లేకపోతే అన్నీ వట్టివే అని బాబు తెలిపాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందించి క్రీడాకారులకు బాసటగా నిలువాలని కోరుతున్నాడు.

ఆరు నెలల్లో జాతీయస్థాయికి

- స్కేటింగ్‌లో సత్తా చాటుతున్న హన్న ఎవ్లీన్



స్కేటింగ్ ప్రాక్టిస్ చేస్తున్న హన్న ఎవ్లీన్ మోతుపల్లి

కరీంనగర్ స్పోర్ట్స్: స్కేటింగ్ అనగానే అందిరికీ ఇదో క్రీడ అని మాత్రమే తెలుసు. టీవీల్లో చూసిన వారు సైతం కొంత మంది ఉన్నప్పటికీ స్వయంగా చూసినవారు చాలా తక్కువ. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోని రోలార్ స్కేటింగ్ రింక్‌పై ఇటీవల పలువురు క్రీడాకారులు ప్రాక్టీస్ చేస్తు సందడి చేస్తున్నారు. అందరిలా స్కేటింగ్ ప్రాక్టీస్ చూసిన హన్న ఎవ్లిన్ మోతుపల్లి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శిక్షణ తీసుకుని ఆరు నెలల్లోనే జాతీయస్థాయికి ఎదిగింది.

హన్న ఎవ్లీన్ మోతుపల్లి నగరంలోని సెయింట్‌పాల్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు లీనా ప్రియదర్శిని, రాజ్ కుమార్ ప్రోత్సహించడంతో పాటు కోచ్ మెలకువలతో కేవలం 6 నెలల వ్యవధిలోనే ఐస్ స్కేటింగ్‌లో జాతీయస్థాయికి ఎంపికైంది. ఢిల్లీలోని గుర్గావ్‌లో ఈనెల 12 నుంచి 15 వరకు జరుగిన జాతీయ ఐస్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి జిల్లా పేరును నిలిపింది.

అన్నిటా..

హన్న ఎవ్లీన్ మోతుపల్లిస్కేటింగ్ లోనే కాదు అటు చదువులోను, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్విజ్, వ్యాసరచన, తదితర వాటిలో సైతం రాణిస్తూ అన్ని రంగాలకు స్కూల్‌లో రోల్ మోడల్‌గా నిలుస్తుంది. స్కేటింగ్‌కు రాక ముందు స్విమ్మింగ్ చేరిన హన్న ఈత పోటీల్లోనూ పాల్గొంది.